ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 1 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## సెప్టెంబర్‌లో సెలవులున్నాయా? ట్రేడింగ్ ఆగుతుందా?

వినాయక చవితితో ఆగస్టు నెలాఖరులో ప్రారంభమైన పండుగ సీజన్ సెప్టెంబర్, అక్టోబర్ వరకు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో చాలా మంది ఇన్వెస్టర్లు తదుపరి స్టాక్ మార్కెట్ సెలవుల గురించి ఆలోచిస్తున్నారు. సెప్టెంబర్ నెలలో ఏమైనా సెలవులు ఉన్నాయా.. ఎన్ని రోజులు ట్రేడింగ్ అందుబాటులో ఉంటుంది? అన్న సందేహాలుంటే ఈ కథనంలో తెలుసుకోండి. గణేష్ చతుర్థి సందర్భంగా ఆగస్టు 27 బుధవారం స్టాక్ మార్కెట్‌కు సెలవు వచ్చింది. తదుపరి మార్కెట్ సెలవు సెప్టెంబర్ లో కాకుండా అక్టోబర్ లో వస్తుందని ఇన్వెస్టర్లు గమనించాలి. అయితే, రెగ్యులర్ వారాంతపు సెలవులను పరిగణనలోకి తీసుకుంటే, సెప్టెంబర్ నెలలో ఎనిమిది రోజులు భారత స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్

# కాళేశ్వరంపై సీబీఐ

- ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై సమగ్ర విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- అసెంబ్లీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ అనంతరం సీఎం రేవంత్ ప్రకటన
- కమీషన్లు దండుకునేందుకు తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని ఆరోపణ
- బీఆర్ఎస్ హయాంలోనే ప్రాజెక్టు కూలిందని వెల్లడి..
- కేసీఆర్, హరీశ్, ఈటల సహా అధికారులే బాధ్యులని స్పష్టీకరణ
- కేసీఆర్ దోపిడీ దొంగగా మారి రూ. లక్ష కోట్ల తెలంగాణ సొత్తు దోచుకున్నారని ధ్వజం



**సూర్య హైదరాబాద్**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలు, ప్రజాధనం దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై విచారణను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో అంతర్‌రాష్ట్ర అంశాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలు, ఏజెన్సీలు పాలుపంచుకున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం, ఫైనాన్సింగ్‌లో వ్యాప్కోస్ వంటి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, పీఎఫ్‌సీ, ఆర్ఈసీ వంటి ఆర్థిక సంస్థలు పాలుపంచుకున్నందున సీబీఐకి విచారణ అప్పగించడం సముచితమని తమ ప్రభుత్వం భావిస్తుందన్నారు. శాసనసభలో ఆదివారం జరిగిన 'కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, జస్టిస్ పీసీ ఘోస్ విచారణ కమిషన్ నివేదిక'పై జరిగిన సుమారు తొమ్మిదిన్నర గంటలపాటు జరిగిన సుదీర్ఘ చర్చకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. ఆదివారం అర్ధరాత్రి 1:40 గంటల వరకు సాగిన శాసనసభ చర్చలో సీఎం రేవంత్ ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. 'తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ - మిగతా 2లో

### బీసీలకు మంచి జరిగే సమయం వచ్చింది


- స్థానిక సంస్థల్లో వారికి 42% రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి
- రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణను సెప్టెంబరు 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు సూచించడంతోనే కార్యాచరణ ప్రారంభించాం
- కాంగ్రెస్ ఒక్కసారి మాట ఇస్తే వెనక్కు తగ్గదు
- తెలంగాణ ఏర్పాటు చేస్తామని 2004లో సోనియాగాంధీ మాట ఇచ్చారు



## 'ప్రొఫైల్ ' నకిలీ.. 'సైబర్' మకిలి

- ఆన్ లైన్ మోసాల్లో ఇలాంటివే ఎక్కువ
- సైబర్ వేధింపులు, ప్రొఫైల్ హ్యాకింగ్ కూడా
- నాలుగేళ్లలో మూడురెట్లు పెరిగిన ఫిర్యాదులు
- ఎన్ సీఆర్‌పీలో వెల్లువెత్తుతున్న కంప్లయింట్స్

3



## ఇదేం 'మైత్రి'.. భారత్‌పై అమెరికా ధోరణి

- స్నేహ ఆకాంక్షలు.. అంతలోనే ఆంక్షలు
- ద్వైపాక్షిక బంధం ఎత్తుపల్లాలమయం
- సుంకాల ద్వారా మరోసారి స్నేహధర్మానికి అమెరికా తూట్లు పొడుస్తోంది.

## వరద బాధితులకు బీజేపీ అండ



- ఎంపీ నిధుల నుంచి రూ.80 లక్షలు సాయం.. కాంగ్రెస్ చేతులెత్తేసింది: రాంచందర్‌రావు
- 17న హైదరాబాద్ లిబరేషన్ డే
- పరేడ్ గ్రౌండ్‌లో వేడుక
- హాజరుకానున్న రాజ్‌నాథ్: కిషన్‌రెడ్డి

**సూర్య హైదరాబాద్**

రాష్ట్రంలో భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఆరుగురు బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి ఒక్కొక్కరు రూ.10 లక్షల చొప్పున రూ.80 లక్షలు కేటాయించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. తమ ఎంపీలు తక్షణమే ముందుకు వచ్చి - మిగతా 2లో



## నీటి లభ్యత కోసమే మేడిగడ్డకు

**శాసనసభలో మాజీ మంత్రి హరీశ్‌రావు**

- సీడబ్ల్యూసీ, నిపుణుల కమిటీ, రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీలన్నీ అదే చెప్పాయి
- మహారాష్ట్ర ప్రభుత్వం కూడా తుమ్మిడిహెట్టికి ఒప్పుకోలేదు
- పోలవరం 10 సార్లు కూలితే ఎన్‌డీఎస్‌ఏ ఎందుకు రాలేదు
- మేడిగడ్డలో కూలిన చోట మరమ్మతులు చేస్తే సరిపోతుంది

# కాంగ్రెస్‌కు యువకులే అంబాసిడర్లు



- యువత వారి భవిష్యత్తు కోసం పోరాడాలి
- 2029 రాహుల్ ప్రధానినామ సంవత్సరం కావాలి
- వచ్చే ఏడాది జరిగే కేరళ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయి
- కేరళలో ఎంపీ కేసీ వేణుగోపాల్ 'మెరిట్ అవార్డ్-2025'లో సీఎం రేవంత్

**సూర్య హైదరాబాద్**

'దేశంలోని యువత హక్కులను బీజేపీ కొల్లగొడుతోంది. యువత హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోంది. మీరే మా నమ్మకం. యువకులే కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్లు. మీ భవిష్యత్తుతోపాటు దేశం కోసం పోరాడండి'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పెద్ద ఉద్యమం జరుగుతోందన్నారు. ప్రతి భారతీయుడి ఓటు హక్కును కాపాడేందుకు.. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలని కోరారు. కేరళలోని అలెప్పి పట్టణంలో కాంగ్రెస్ ఎంపీ, ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్ ఆదివారం నిర్వహించిన 'ఎంపీ మెరిట్ అవార్డ్%-%2025'కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రతిభావంతులైన టెన్త్, ప్లస్ టూ విద్యార్థులు, యువతకు అవార్డులు ప్రదానం చేశారు. - మిగతా 2లో



# డ్రాగన్-ఏనుగు ఒక్కటవ్వాలి

- భారత్‌తో సంబంధాలపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్
- ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీతో సమావేశం
- ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సమావేశానికి ప్రాధాన్యం
- సరిహద్దు సమస్య భారత్-చైనా సంబంధాన్ని నిర్వచించనివ్వకూడదు
- స్నహితులుగా ఉండటం, మంచి పొరుగువారిగా ఉండటం, డ్రాగన్, ఏనుగు కలిసి రావడం చాలా ముఖ్యం
- సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం కొనసాగుతుందని ఆశిస్తున్నా:మోదీ

3

### పాక్ సరిహద్దు తీవ్రవాదంపై భారత్‌కు చైనా మద్దతు

- మీ బోర్డర్ దాటి వస్తున్న పాక్ టెర్రరిస్టుల సంగతేంటి?
- టెర్రర్ కార్యకలాపాల వ్యతిరేకంగా భారత్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇస్తాం
- ఎటువంటి ఉగ్రవాద చర్యల నిర్మూలనకైనా తమ మద్దతు ఉంటుంది
- టియాంజిన్ నగరంలో ఎస్‌సీవో సదస్సులో పాల్గొన్న మోదీ..
- ప్రాంతీయ శాంతి, ఆర్థిక స్థిరత్వం, సరిహద్దు ఉద్రిక్తతల తగ్గింపు, సాంకేతిక రంగాల్లో సహకారం పెంచుకునే వంటి అంశాలపై చర్చలు
- వాణిజ్య, టెక్నాలజీ, రక్షణ రంగాల్లో ఒప్పందాలు చేసుకునే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# కాళేశ్వరంపై సీబీఐ

-మొదటిపేజీ తరువాయి

నేతృత్వంలో విచారణ కమిషన్ (సీఓఐ)ను నియమించింది. విచారణ కమిషన్ తన నివేదికను ఈ ఏడాది జూలై 31న ప్రభుత్వానికి సమర్పించింది. గత నెల 4న జరిగిన మంత్రిమండలి సమావేశం ఈ నివేదికను ఆమోదించింది. తదుపరి చర్చ జరిపేందుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కేబినెట్ చేసిన తీర్మానం ప్రకారం ఈ నివేదికపై శాసనసభలో చర్చ జరిగింది. పీసీ ఘోష్ విచారణ కమిషన్ నివేదికలో క్రిమినల్ చర్యలకు అర్హమైన అనేక లోపాలు, అవకతవకలను గుర్తించింది. నిర్లక్ష్యం, దురుద్దేశం, ఉద్దేశపూర్వకంగా వాస్తవాలను తొక్కిపెట్టడం, ఆర్థిక అవకతవకల వంటి అంశాలను ప్రస్తావించింది.

మూడు బ్యారేజీల నిర్మాణంలో తప్పు జరిగిందని.. అసలు ప్రణాళిక లేదని కమిషన్ తేల్చిచెప్పింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నివేదిక ప్రకారం మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ లోపాలు కారణమని తేలింది. నాణ్యత, నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల నిర్మాణంలో లోపాలు ఏర్పడ్డాయని ఎన్‌డీఎస్‌ఏ గుర్తించింది. ఈ అంశాలన్నింటిపై లోతుగా, మరింత సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరాన్ని ఎన్‌డీఎస్‌ఏ విచారణ కమిషన్ నివేదికలు స్పష్టం చేశాయి' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**కాంట్రాక్టర్ల కోసమే మేడిగడ్డకు మార్పు**

'కేసీఆర్ ఆదేశాల మేరకే మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణానికి వ్యాప్కోస్ నివేదిక ఇచ్చింది. లిఫ్టులు, పంపుల సంఖ్య పెరగడంతోనే ప్రాజెక్టు అంచనా వ్యయం పెరిగింది. కాంట్రాక్టర్ల కమీషన్లకు తలొగ్గి నిర్మాణ లోపాలపై కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మేడిగడ్డ కుప్పకూలింది. దుర్మార్గంగా ఆలోచించి దోపిడీ దొంగగా మారి తెలంగాణ సొత్తు లక్షల కోట్ల రూపాయలు కేసీఆర్ దోచుకున్నాడు. కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి వందల ఎకరాలు, ఫామ్‌హౌస్‌లు, మీడియా సంస్థలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలి? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 85,449 కోట్లు అప్పు తీసుకున్నారు. ప్రాణహిత%–%చేవెళ్ల ప్రాజెక్టు ఊరుపేరు మార్చి రూ. 1.50 లక్షల కోట్ల భారాన్ని తెలంగాణపై మోపారు. తెచ్చిన రుణంలో ఇప్పటివరకు అసలు, వడ్డీ కలుపుకుని రూ. 49,835 కోట్లు బ్యాంకులకు అప్పు చెల్లించాం. అసంపూర్తిగా మిగిలి ఉన్న ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ. 47 వేల కోట్లు అవసరం ఉంది. లోపభూయిష్ట నిర్ణయాలతో ఆర్థికభారం మోపిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం పూర్తిచేయాల్సిన ప్రాణహిత ప్రాజెక్టు ఉసురు తీసి ఉరి వేసింది కేసీఆర్ కాదా? కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా తెచ్చిన అప్పులను రీ%–%స్ట్రక్చర్ చేసి వడ్డీ భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం.

నేను ఢిల్లీకి సర్కస్ చూడటానికి వెళ్లడం లేదు. ఇప్పటివరకు ప్రధాని మోదీని కలిసి రూ. 26,400 కోట్ల రుణం రీ%–%స్ట్రక్చర్ చేసి ఏటా రూ. 4 వేల కోట్లు ఆదా చేస్తున్నాం. రుణాలు రీ%–%స్ట్రక్చర్ అయితే ప్రతి నెలా రూ. వేయి కోట్లు ఆదా అవుతాయి. నాకు ప్రధాని మోదీ బడే భాయ్. జెండా, ఎజెండా వేరైనా అనుమతులు, నిధులు తెచ్చుకునే బాధ్యతపై నాపై ఉంది. మోదీని కలిసేందుకు నాకు భేషజాలు లేవు' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# బీసీలకు మంచి జరిగే సమయం వచ్చింది

హైదరాబాద్

వెనుకబడిన వర్గాలకు మంచి జరిగే సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారికి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల సవరణ బిల్లులను శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదివారం శాసనసభలో ప్రవేశపెట్టారు. దీనిపై తొలుత భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడగా.... ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... "నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, బీసీ మంత్రిగా పనిచేసిన గంగుల కమలాకర్... వారి పార్టీ ఆదేశాలతో తెలంగాణ సమాజంలో అపోహలు సృష్టించేలా, ప్రజల్లోకి తప్పుడు సమాచారం వెళ్లేలా మాట్లాడుతున్నారు. రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణను సెప్టెంబరు 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు సూచించడంతోనే కార్యాచరణ ప్రారంభించాం. కాంగ్రెస్ ఒక్కసారి మాట ఇస్తే వెనక్కు తగ్గదు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని 2004లో సోనియాగాంధీ మాట ఇచ్చారు. దాన్ని నిలబెట్టుకున్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారు. దాని అమలుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నాం.

**కేసీఆర్‌ను సభకు రమ్మని చెప్పండి**

భారత రాష్ట్ర సమితి నాయకులను ప్రజలు శిక్షించారు. అయినా బుద్ధి మారకపోతే సభలో ఇప్పుడున్న హోదా కూడా ఉండదు. రాహుల్‌గాంధీ ఆదేశాలు లేకుండానే రేవంత్‌రెడ్డి రిజర్వేషన్లు అమలు చేస్తారా? ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను సభకు రమ్మనండి. ఆయన వచ్చి... 'మేం



చేయలేకపోయిన రిజర్వేషన్లను మీరు చేస్తున్నారు' అని సభలో అనుంటే పెద్దరికం పెరిగేది. రాజకీయాలు, వివాదాలకు తావు లేకుండా గంగుల కమలాకర్ సూచనలు చేయాలి. ఏదైనా మంచీచెడు ఉంటే నేను చూసుకుంటా. మనం పాత స్నేహితులం. భారత రాష్ట్ర సమితి నాయకుల పోకడలు ఎల్.రమణ, గంగులకు తెలియవా? (మీకు తెలుసు కదా అని భారత రాష్ట్ర సమితి సభ్యులు అనడంతో) నాకు తెలుసు కాబట్టే ఇక్కడ కూర్చున్నా. వారిది కల్వకుంట్ల కుటుంబం కాదు. కలవకుండా చేసే కుటుంబం. బీసీలు ఓసీలతో, ఎస్సీలు ఎస్టీలతో, మైనారిటీలు హిందువులతో కలవొద్దని వారికి ఉంటుంది. బిల్లుపై చర్చ లేకుండా ఏకగ్రీవం చేస్తే కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. మోదీ అపాయింట్‌మెంట్‌ను భాజపా సభ్యుడు పాయల్ శంకర్ ఇప్పిస్తే అందరం వెళ్లి కలుద్దాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేస్తూ గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చట్టాలు చేసింది. దాంతో బీసీలకు పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 23%, పురపాలక చట్టం ప్రకారం 31% రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. ఈ చట్టాల సవరణతో 42% రిజర్వేషన్లను అమలు చేస్తాం" అని పేర్కొన్నారు.

**ప్రధానిని అపాయింట్‌మెంట్ అడిగినా ఇవ్వలేదు...**

అఖిలపక్షంతో కలిసేందుకు ప్రధానిని ఐదుసార్లు అపాయింట్‌మెంట్ కోరినా ఇవ్వలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకే ఢిల్లీ జంతర్‌మంతర్‌లో ధర్నా, దీక్ష చేపట్టాం. ఇతర పార్టీలకు చెందిన 100 మంది ఎంపీలు మద్దతు పలికినా భారత రాష్ట్ర సమితికి చెందిన రాజ్యసభ సభ్యులు కన్నెత్తి చూడలేదు. గంగుల కమలాకర్ కూడా రాలేదు. వారి పార్టీ నాయకుడు రిజర్వేషన్ల అమలుకు సిద్ధంగా లేరు. రిజర్వేషన్ల అమలుకు తాను మొదటి వరుసలో ఉంటానని ఆయన చెప్పారే తప్ప... కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఉంటారని చెప్పలేదు. వారు కడుపు నిండా విషం పెట్టుకున్నారు.

# నీటి లభ్యత కోసమే మేడిగడ్డకు

హైదరాబాద్

తుమ్మిడిహెట్టి వద్ద ప్రతిపాదించిన ప్రాణహిత%–%చేవెళ్ల ప్రాజెక్టును కొనసాగించేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంతో కృషి చేశామని.. మహారాష్ట్ర ప్రభుత్వంతోపాటు సీడబ్ల్యూసీ, నిపుణుల కమిటీ, ఇతర సంస్థలన్నీ ఆ ప్రాజెక్టుకు ఒప్పుకోకపోవడం వల్లే దానిని మేడిగడ్డకు మార్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో ఆదివారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు గల కారణాలను వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పలుమార్లు హరీశ్‌రావుకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు అడ్డు తగిలారు. ఒక సమయంలో హరీశ్‌రావుకు స్పీకర్ మైక్ కట్ చేసి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మాట్లాడే అవకాశం ఇవ్వడంతో బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వెళ్లి ఆందోళన చేశారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు జోక్యంతో హరీశ్‌రావుకు స్పీకర్ కొంత సమయం ఇచ్చారు.

**తుమ్మిడిహెట్టి వద్ద ఉపయోగం లేదంటేనే..**

నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర ఒప్పుకోకపోవడం, చాప్రాల్ అభయారణ్యం ఉండటం వంటి కారణాలతోనే తమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు ముందుకు సాగలేదని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ స్వయంగా మహారాష్ట్ర సీఎంను కలిసినా ఫలితం లేకపోయిందని చెప్పారు. అప్పటి కేంద్ర మంత్రి ఉమాభారతి రాసిన లేఖలోని మూడో పేజీలో తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. 2009 నుంచి 2014 వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి వద్ద తట్టెడు మట్టి కూడా ఎందుకు తీయలేదని ప్రశ్నించారు.

'తమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును



మార్చినప్పుడు నీళ్ల ప్రవాహం ఎలా పెరిగింది అని మంత్రి జూపల్లి అంటున్నారు. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు 116 కిలోమీటర్ల దూరం ఉండగా, మధ్యలో మహారాష్ట్రలోని 16 వాగులు, తెలంగాణలోని 8 వాగుల నీళ్లు కలుస్తాయి. మేడిగడ్డ దగ్గర అదనంగా 120 టీఎంసీల నీటి లభ్యత ఉంటుంది. మా సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు కట్టి మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నీళ్లు తెచ్చారని రిటైర్డ్ ఇంజినీర్లు కమిషన్‌కు స్పష్టంగా చెప్పారు. కానీ కమిషన్ వారి రిపోర్ట్‌ను పట్టించుకోలేదు'అని హరీశ్‌రావు వివరించారు.

**పోలవరం కూలితే ఎన్‌డీఎస్‌ఏ ఎందుకు రాలేదు?**

డీపీఆర్ లేకుండా టెండర్లు పిలుస్తారా అంటున్నారు. ప్రాణహితకు డీపీఆర్ 2009లో వస్తే, 28 ప్యాకేజీలకు టెండర్లు, మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చింది మీరు (కాంగ్రెస్ ప్రభుత్వం). నారాయణపేట లిఫ్టు ఇరిగేషన్‌కు డీపీఆర్ లేకుండా టెండర్లు పిలిచింది మీరు కాదా? జలయజ్ఞంలో ఎన్నో ప్రాజెక్టులకు డీపీఆర్‌లు లేకుండానే టెండర్లు పిలిచారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎన్‌డీఎస్‌ఏ గురించి గొప్పగా చెపుతున్నారు. దేశం మొత్తానికి ఒక నీతి, కాళేశ్వరానికి ఒక నీతి ఉంటదా? గోదావరి నదిపై కట్టిన పోలవరం 10 సార్లు కూలింది. ఎందుకు ఒక్కసారి కూడా ఎన్‌డీఎస్‌ఏ అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు? ఎన్‌డీఎస్‌ఏ చైర్మన్‌గా పనిచేసిన చంద్రశేఖర్ అయ్యర్ పోలవరం ప్రాజెక్టు సీఈఓగా ఉన్న సమయంలోనే అది 5 సార్లు కూలింది. ఆయన ఇచ్చే రిపోర్టుకు ఇక విశ్వసనీయత ఏముంటది? ఎస్ఎల్బీసీ, సుంకిశాల కూలాయి. వట్టెం మునిగింది, పెద్దవాగు కొట్టుకుపోయింది. అయినా వీటి మీద ఎన్‌డీఎస్‌ఏ రాదు, కమిషన్లు వేయరు. ఎన్‌డీఎస్‌ఏ తన రిపోర్టులో మేడిగడ్డ బరాజ్ ఏడో బ్లాకు నిర్మించి ఆపరేషన్‌లోకి తేవాలి అని సూచిస్తే ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు?'అని ప్రశ్నించారు.

**మేడిగడ్డలో మరమ్మతు చేస్తే సరిపోతుంది..**

మేడిగడ్డ బరాజ్‌లోని ఏడో బ్లాకులో మూడు పిల్లర్లు కుంగటం తప్ప వ్యవస్థ అంతా అద్భుతంగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఏడు బ్లాకుల్లో ఒక బ్లాకు మొత్తం తీసినా రూ.300 నుంచి రూ. రూ.4 వందల కోట్ల ఖర్చు అవుతుందని చెప్పారు. అది కూడా చేయకుండా ఎందుకు రాజకీయ రాద్ధాంతం చేస్తున్నాని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు ఒకవైపు కాళేశ్వరం కూలిందని చెబుతూ.. మరోవైపు హైదరాబాద్‌కు కాళేశ్వరం నీళ్లు తెస్తామని రూ.7,000 కోట్లతో టెండర్లు వేశారని, కాళేశ్వరం కూలిపోతే హైదరాబాద్‌కు కాళేశ్వరం నీళ్లు ఎక్కడికెళ్లి వస్తాయి?'అని ప్రశ్నించారు.

## వరద బాధితులకు బీజేపీ అండ

-మొదటిపేజీ తరువాయి

సహాయక చర్యల కోసం నిధులను కేటాయించడం ప్రశంసనీయమని అన్నారు. వర్షాలతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలంటూ రాంచందర్‌రావు ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సిరిసిల్ల జిల్లా ప్రజలకు రూ.10 లక్షలు అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఈ మొత్తాన్ని సిరిసిల్ల కలెక్టర్‌కు త్వరలోనే ఇస్తానని పేర్కొన్నారు.

**మోదీ తల్లి పట్ల కాంగ్రెస్ వ్యాఖ్యలు సరికాదు: కిషన్ రెడ్డి**

ప్రధాని మోదీ తల్లి పట్ల కాంగ్రెస్ నాయకులు, రాహుల్ గాంధీ మానవత్వం లేకుండా మాట్లాడారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అలాంటి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఆదివారం బోరబండలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భారతదేశంలో విలీనం కావడానికి సర్దార్ పటేల్ చేసిన కృషిని మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావించారని తెలిపారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో హైదరాబాద్ లిబరేషన్ డేను నిర్వహించనున్నామని, ఆ కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరవుతారని వెల్లడించారు. అలాగే విశ్వకర్మ దివ్‌సను జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటామని, అదే రోజు ప్రధాని మోదీ పుట్టిన రోజు కూడా కావడంతో తెలంగాణలో 3ముఖ్యమైన కార్యక్రమాలను ఒకే రోజున నిర్వహిస్తామని చెప్పారు. కాగా, ఖైరతాబాద్ మహాగణపతిని ఆదివారం సాయంత్రం కిషన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఖైరతాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆదర్శ్ వంశీకర్ తయారు చేయించిన 26 కిలోల లడ్డూను గణేషుడికి సమర్పించారు.

**రాహుల్ దిష్టిబొమ్మ దహనం**

ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి డిమాండ్ చేశారు. బిహార్‌లో రాహుల్, ప్రియాంక సమక్షంలోనే కాంగ్రెస్ నేతలు మోదీ తల్లిపై దుర్భాషలాడటం దేశ ప్రజల మనసును కలచివేసిందన్నారు. ఆ వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద మహిళా మోర్చా నేతలు ధర్నా నిర్వహించారు. రాహు ల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

## కాంగ్రెస్‌కు యువకులే అంబాసిడర్లు

-మొదటిపేజీ తరువాయి

అనంతరం రేవంత్ మాట్లాడుతూ యువతలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంతోపాటు వారిలో స్ఫూర్తి నింపేందుకు ఈ అవార్డులు ఎంతో దోహదపడతాయన్నారు. 100 శాతం ఫలితాలు సాధించిన 150 పాఠశాలల్లోని 3,500 మంది విద్యార్థులకు అవార్డులు అందించడం అభినందనీయమన్నారు. దేశంలో విద్యకు, కేరళ రాష్ట్రానికి బలమైన సంబంధం ఉందని.. 100 శాతం అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రంగా దేశంలోని ఇతర రాష్ట్రాలకు కేరళ ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. కేరళలో అమలవుతున్న వయోజన విద్యా కార్యక్రమం కూడా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడుతోందని చెప్పారు. విద్యకున్న ప్రాధాన్యత గురించి తెలంగాణ సమాజానికి కూడా తాను ప్రతి సందర్భంలో చెప్పడమే కాకుండా తెలంగాణలో విద్యాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామని వివరించారు. తెలంగాణలోని పేదలకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పించామని చెప్పారు. విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అగ్రస్థానంలో నిలుస్తున్న కేరళపట్ల తనకు ఒకింత అసూయ కలుగుతోందని రేవంత్ వ్యాఖ్యానించారు.

**21 ఏళ్లకే ఎమ్మెల్యే ఎందుకు కాకూడదు?**

దేశంలోని యువత వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తిని గుర్తించాలని సీఎం రేవంత్ కోరారు. 'చిన్న వయసులోనే యువత సివిల్స్‌కు ఎంపికై ఐఏఎస్‌లుగా జిల్లా పాలనా వ్యవస్థను సమర్థంగా నడుపుతున్నప్పుడు 21 ఏళ్లకే యువత ఎమ్మెల్యేలు ఎందుకు కాకూడదు? ఆ దిశగా రాజ్యాంగాన్ని సవరించుకోవాలి. దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉండగా దాన్ని 18 ఏళ్లకు తగ్గించారు. కానీ ఇప్పటికే ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కనీస వయసు 25 ఏళ్లుగానే ఉంది. ఇకనైనా యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది'అని రేవంత్ అభిప్రాయపడ్డారు. 2029లో లోక్‌సభ ఎన్నికలు రెండు ప్రధాన శక్తుల మధ్య జరగబోతున్నాయని.. యువత ఈ అంశాన్ని గ్రహించాలని కోరారు. వచ్చే ఏడాది జరిగే కేరళ ఎన్నికలను 2029లో దేశ భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలుగా రేవంత్ అభివర్ణించారు. 2029లో రాహుల్ గాన్ధీని ప్రధానిని చేయాలనే సంకల్పంతో ముందుకెళ్లాలని.. ఆ ఏడాదిని రాహుల్ ప్రధానినామ సంవత్సరంగా అందరికీ చాటాలని చెప్పారు. యువతను ప్రోత్సహించేందుకు కేసీ వేణుగోపాల్ చూపుతున్న చొరవను ప్రతి రాష్ట్రంలో, ప్రతి నియోజకవర్గంలో స్ఫూర్తిగా తీసుకొని నాయకులు ముందుకెళ్లాలని రేవంత్ కోరారు.

## 11 గుంటల భూమి.. ప్రాణాల మీదికి తెచ్చింది

ఇబ్రహీంపట్నం



దాయాదుల మధ్య భూవివాదం ప్రాణాల మీదకు తెచ్చింది. ఓ వర్గం మరో వర్గంపై గొడ్డళ్లు, కత్తులతో దాడికి తెగబడింది. ఈ దాడిలో ఓ యువకుడు మరణించగా, అతని భార్య, సోదరుడి దంపతులు, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి దండుమైలారం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలో అన్నదమ్ములు గుడేటి నర్సింహ, యాదయ్య, మల్లయ్య, జంగయ్యలకు 18.12 ఎకరాల భూమి ఉంది. ఒక్కొక్కరి వాటాగా 4.23 ఎకరాల భూమి ఉండాలి. కాని నర్సింహ, యాదయ్యలకు ఉండాల్సిన దానికన్నా 11 గుంటల భూమి ఎక్కువ ఉంది. కొంతకాలం క్రితం యాదయ్య మృతిచెందగా వివాదం దాయాదులైన వారి కుమారుల వరకు వెళ్లింది. అదనంగా ఉన్న భూమి తమకు చెందాలని మల్లయ్య, జంగయ్యల కుమారులు అడుగుతూ వస్తున్నారు. దీనికి నర్సింహ, యాదయ్యల కుమారులు ఒప్పుకోకపోవడంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. గత ఏడాది పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. దీంతో వివాదాస్పద భూమిలోకి ఎవరూ వెళ్లొద్దని ఇబ్రహీంపట్నం ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. దానిని అతిక్రమించి నర్సింహ, యాదయ్య కుటుంబీకులు ఆదివారం ఆ భూమిలో వరినాట్లు వేస్తుండగా మల్లయ్య కుమారులు బాల్‌రాజ్, అతని భార్య పావని, సోదరుడు పర్వతాలు, అతని భార్య మంజుల, జంగయ్య కుమారులు ధన్‌రాజ్, వెంకట్ అడ్డుపడ్డారు. దీంతో వారిపై నర్సింహ, యాదయ్య కుటుంబీకులు గొడ్డళ్లు, కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో బాల్‌రాజ్(37) తీవ్రంగా గాయపడగా ఇబ్రహీంపట్నం సీహెచ్‌సీకి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన పావని, పర్వతాలు, మంజుల, వెంకట్‌లను ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ ఆస్పత్రిలో చేర్చారు. మంజుల పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని గ్లోబల్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఓ వర్గానికి చెందిన 9 మందిపై కేసులు నమోదు చేశారు. మృతుడు బాల్‌రాజ్ వర్గం ఈ దాడి వెనుక ఓ కాంగ్రెస్ నాయకుడు ఉన్నాడని, అతనిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మరో వర్గంలో కూడా ఐదుగురికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.

# డ్రాగన్-ఏనుగు ఒక్కటవ్వాలి

తియాన్‌జిన్ (చైనా)



డ్రాగన్, ఏనుగు ఒక్కటవ్వాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అభిప్రాయపడ్డారు. బీజింగ్‌కు న్యూఢిల్లీ ఒక ముఖ్యమైన మిత్రుడని పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు తమ బంధాన్ని వ్యూహాత్మకంగా, సుదీర్ఘకాల దృక్పథంతో ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. చైనా పోర్టు నగరం తియాన్‌జిన్‌లో ఆదివారం ప్రారంభమైన రెండు రోజుల షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఆయన భారత ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. స్నేహితులుగా ఉండటం, మంచి పొరుగువారిగా ఉండటం, డ్రాగన్, ఏనుగు కలిసి రావడం చాలా ముఖ్యమని జిన్‌పింగ్ అన్నారు. సరిహద్దు సమస్య భారత్-చైనా సంబంధాన్ని నిర్వచించనివ్వకూడదని జిన్‌పింగ్ పేర్కొన్నట్టు ఆ దేశ పత్రిక జిన్హువా వెల్లడించింది. కాగా, భారత్-చైనా సరిహద్దు సమస్యపై న్యాయమైన, సహేతుకమైన, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపేందుకు కలిసి పనిచేయడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అంగీకరించారు. పరస్పర విశ్వాసం, గౌరవం భారత్-చైనా సంబంధాలకు మార్గనిర్దేశం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

గంటసేపు జరిగిన ఇరు నేతల సమావేశంలో సరిహద్దు ప్రతిష్టంభనపై ప్రత్యేక ప్రతినిధుల మధ్య ఒప్పందం నుంచి కైలాస మానససరోవర్ యాత్ర పునః ప్రారంభం, రెండు దేశాల మధ్య ప్రత్యక్ష విమానాల పునరుద్ధరణ వరకు ద్వైపాక్షిక సంబంధాలలో ఇటీవలి పురోగతిని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. 280 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలు ఈ రెండు దేశాల సహకారంతో ముడిపడి ఉన్నాయని, సర్వ మానవాళి సంక్షేమానికి ఇది మార్గదర్శనం చేస్తుందని మోదీ పేర్కొన్నారు. పరస్పర నమ్మకం, గౌరవం, సున్నితత్వం ఆధారంగా మన సంబంధాలను ముందుకు తీసుకువెళ్లడానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. కాగా, ఉగ్రవాదం, న్యాయమైన వాణిజ్యం వంటి ద్వైపాక్షిక, ప్రాంతీయ, ప్రపంచ సమస్యలు, ఉమ్మడి సవాళ్లపై బహుళపక్ష వేదికలకు విస్తరించడం అవసరమని ఇద్దరు నాయకులు భావించారని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం కొనసాగుతుందని ఆశిస్తున్నా : ప్రధాని మోదీ**

పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం ఆధారంగా చైనాతో ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకెళ్లడానికి తాము కట్టుబడి ఉన్నామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో చర్చల సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల ప్రజల సంక్షేమం ఇరుదేశాల ద్వైపాక్షిక సహకారంతో ముడిపడి ఉందని అన్నారు. సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్రమోదీ ఇవాళ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో భాగంగా వీరి మధ్య భేటీ జరిగింది. ఏడేళ్ల తర్వాత చైనాలో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అమెరికా భారీ సుంకాల నేపథ్యంలో ఇరుదేశాల మధ్యనున్న విభేదాలను పక్కన పెట్టి, రెండు ఆసియా పొరుగు దేశాలు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్న వేళ ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

షాంఘై సహకార సంస్థ సదస్సు 2025 కోసం చైనాలోని తియాంజిన్ నగరానికి చేరుకున్న ప్రధాని.. అక్కడ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోపాటు అనేక మంది ప్రపంచ నాయకులతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలోనే మోదీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. దాదాపు 10 నెలల తర్వాత ఈ ఇద్దరు నేతలు భేటీ అయ్యారు. చివరిసారిగా ఈ నేతలు రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో కలుసుకున్నారు.

2020లో గల్వాన్ లోయలో చోటుచేసుకున్న ఘర్షణల తర్వాత భారత్-చైనా సంబంధాలు మసకబారాయి. ఆ సంబంధాలు మళ్లీ సాధారణ స్థితికి రావడానికి ఈ భేటీ తోడ్పడుతుందని నిపుణులు భావిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలును సాకుగా చూపి ట్రంప్ విధించిన సుంకాల కారణంగా ఇరుదేశాలు ఒత్తిడికి గురవుతున్న సమయంలో ఈ సమావేశం కీలకంగా మారింది. మోదీ, జిన్‌పింగ్ మధ్య జరిగిన చర్చల్లో ఇరుదేశాల సంబంధాలను మెరుగుపరుచుకోవడమనేది ప్రధాన ఎజెండాగా ఉంది.

**ఏమిటీ పంచశీల ఒప్పందం?**

1954 ఏప్రిల్ 29వ తేదీన భారత్, చైనా అనుసరించాల్సిన విధానాలను ఐదు సూత్రాల నియమావళిగా రూపొందించారు. వీటిని పంచశీల సూత్రాలు అంటారు. అవి..

1. తోటి దేశ ప్రాదేశిక సమగ్రత, సారభౌమత్వాన్ని పూర్తిస్తాయిలో గౌరవించడం
2. ఆ దేశంపై దురాక్రమణకు పాల్పడకపోవడం
3. ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం
4. ఇరుదేశాల మధ్య సమానత్వం, ఉమ్మడి ప్రయోజనాల కోసం కృషిచేయడం
5. శాంతియుత సహజీవనానికి బాటలు వేయడం

**ఆంక్షలపై పోరాడుతాం: పుతిన్**


ట్రంప్ విధించిన వివక్షాపూరిత ఆంక్షలపై చైనా, రష్యా పోరాడుతున్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యాఖ్యానించారు. ఎస్‌సీఓ సదస్సు కోసం తియాంజిన్ సిటీకొచ్చిన ఆయన చైనా అధికారిక వార్తాసంస్త జిన్‌హువాతో మాట్లాడారు. "అంతర్జాతీయ సవాళ్లను బ్రిక్స్ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా కీలక మౌలికసదుపాయాల ప్రాజెక్టుల నిర్వహణకు చైనా, రష్యా అదనపు వనరుల సమీకరణలో తలమునకలయ్యాయి. సామాజికఆర్థికాభివృద్ధికి అవరోధంగా మారినఅమెరికా ఆంక్షలను ఎదుర్కొనేందుకు చైనా, రష్యా సమష్టిగా పోరాడుతున్నాయి"అని పుతిన్ అన్నారు.

**మోదీ, జిన్‌పింగ్ భేటీ 'పది'నిసలు**

రష్యాలో బ్రిక్స్ సదస్సు తర్వాత తొలిసారిగా భేటీ అయిన మోదీ, జిన్‌పింగ్‌లు ఇకమీదటైనా ద్వైపాక్షిక ఒప్పందాల్లో పురోగతిని సాధించాలని నిర్ణయించారు
భారత్, చైనా మధ్య నేరుగా పౌరవిమానయాన సర్వీసులను విస్తరించాలని నిర్ణయించారు
కైలాస్ మానససరోవర్ యాత్ర కోసం భారతీయులకు యాత్రా వీసాలు ఇచ్చేందుకు చైనా ముందుకొచ్చింది
పరస్పర వ్యూహాత్మక సార్వభౌమత్వాన్ని గౌరవించుకుంటూనే మూడో దేశం జోక్యాన్ని ఏమాత్రం సహించకూడదని నిర్ణయించుకున్నారు
సరిహద్దు వెంట బలగాల ఉపసంహరణతో శాంతి స్థాపన సాధ్యమైందని నేతలు పునరుద్ఘాటించారు
భారత్, చైనా ఎప్పటికీ మిత్రులుగా, మంచి పొరుగుదేశాలుగా మెలగాలని జిన్‌పింగ్ అభిలషించారు
ఇరుదేశాల బంధాన్ని కేవలం సరిహద్దు వివాదం కోణంలో చూసే ధోరణిని విడనాడాలని నిర్ణయించుకున్నారు. వాణిజ్య, పెట్టుబడుల బంధాన్ని బలోపేతం చేయాలని కోరుకున్నారు
చైనా కంపెనీలకు భారత్‌లో అవకాశం ఇవ్వడం ద్వారా భారత్‌లో విద్యుత్‌వాహన రంగం సైతం వేగంగా విస్తరిస్తుందని ఇరునేతలు ఆశించారు
ఇటీవల చర్చల నిర్ణయాలకు అనుగుణంగా మూడు సరిహద్దుల గుండా సరకు రవాణా, వాణిజ్యానికి ద్వారాలు తెరవాలని మోదీ, జిన్‌పింగ్ నిర్ణయించారు
అధిక టారిఫ్‌లతో చెడిన అమెరికా బంధానికి బదులు పరస్పర బంధాన్ని బలపర్చుకుని అంతర్జాతీయంగా వాణిజ్యరంగంలో ఎదగాలని ఇరునేతలు కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.

# ఇదేం 'మైత్రి'.. భారత్‌పై అమెరికా ధోరణి

పురాతన ప్రజాస్వామ్య దేశమైన అమెరికాకు, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు మధ్య ఉండాల్సిన సహజసిద్ధ మైత్రి అగ్రరాజ్య దుందుడుకు వైఖరి వల్ల కొన్నిసార్లు బలహీనపడుతోంది. తిరిగి ఆ సంబంధాలను గాడిలో పెట్టడానికి దశాబ్దాల సమయం పడుతోంది. వెరసి ద్వైపాక్షిక మైత్రిలో ఒక అడుగు ముందుకు.. ఒక అడుగు వెనక్కి పడుతోంది. సుంకాల ద్వారా మరోసారి స్నేహధర్మానికి అమెరికా తూట్లు పొడుస్తోంది. చరిత్ర పుటలను పరికిస్తే మనదేశం పట్ల అగ్రరాజ్యం తీరు ఇలాగే సాగినట్లు స్పష్టమవుతోంది. అక్కసుతో ఒకప్పుడు తుదముట్టిద్దామనుకున్న భారత రాకెట్‌నే ఆ తర్వాతి కాలంలో అమెరికా ఉపయోగించుకోవాల్సి రావడం.. అంతర్జాతీయ సంబంధాల విషయంలో ఆ దేశ అపసవ్య విధానాలకు నిదర్శనం.



**అప్పుడు 'నై'.. ఇప్పుడు 'సార్'!**

గత నెల 30న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి నైసార్ ఉపగ్రహం నింగిలోకి దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. భారత్, అమెరికాలు ఈ ఉపగ్రహాన్ని ఉమ్మడిగా రూపొందించాయి. దీన్ని మన దేశానికి చెందిన జీఎస్ఎల్‌వీ మార్క్-2 ద్వారా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. ఇప్పుడు ఇరు దేశాల మైత్రికి వారిధిగా నిలిచిన ఈ రాకెట్.. ఒకప్పుడు విభేదాలకు కారణమైంది. అది 1990ల నాటి మాట! అప్పట్లో భారత్.. తన అంతరిక్ష కార్యక్రమం కోసం రాకెట్లను అభివృద్ధి చేస్తోంది. ఇందులో భాగంగా జీఎస్ఎల్‌వీ రాకెట్ ప్రాజెక్టును కూడా చేపట్టింది. ఈ వాహకనౌకలోని ఎగువ దశలో క్రయోజెనిక్ ఇంజిన్ పరిజ్ఞానం అవసరం. అత్యంత సంక్లిష్టమైన ఈ టెక్నాలజీని నాడు రష్యా నుంచి సమకూర్చుకోవాలని భారత్ నిర్ణయించింది. ఈ పరిజ్ఞానాన్ని భారత్ సాధిస్తే.. ఉపగ్రహ ప్రయోగ రంగంలో భారత్ తనకు పోటీ అవుతుందని, తన వాణిజ్య ప్రయోజనాలు దెబ్బతింటాయని భావించిన అగ్రరాజ్యం వెంటనే తన దుర్బుద్ధి బయటపెట్టుకుంది. క్రయోజెనిక్ టెక్నాలజీని క్షిపణులకూ వాడే అవకాశం ఉందంటూ చిలువలు పలువలు చేసి మాట్లాడింది. ఈ పరిజ్ఞానాన్ని భారత్‌కు ఇవ్వవద్దంటూ రష్యా మీద ఒత్తిడి చేసింది. భారత్, రష్యాల అంతరిక్ష సంస్థలపై ఆంక్షలు విధించింది.

**ఇనుమడించిన తేజస్**

అమెరికా ఒత్తిడికి తలొగ్గిన రష్యా.. క్రయోజెనిక్ పరిజ్ఞానాన్ని అందించే ఒప్పందం నుంచి వైదొలిగింది. దీనికి బదులు దాదాపు అర డజను క్రయోజెనిక్ ఇంజిన్లను మాత్రమే అందించింది. ఆ తర్వాత ఈ ఇంజిన్ టెక్నాలజీలోని సంక్లిష్టతలను ఒడిసిపట్టి, సొంతంగా ఆ యంత్రాలను తయారుచేసుకోవడానికి భారత్ ఎంతో శ్రమించాల్సి వచ్చింది. ఇందుకు 20 ఏళ్లు పట్టింది. ఈ పరిజ్ఞానంపై మన దేశం పట్టు సాధించకుండా చేయడానికి అమెరికా అన్ని ప్రయత్నాలూ చేసింది. ఈ అవరోధాలన్నీ భారత్‌కు వరాలే అయ్యాయి. ఎంతో శ్రమించి, మన శాస్త్రవేత్తలు క్రయోజెనిక్ పరిజ్ఞానంపై పూర్తి పట్టు సాధించారు. అలా సొంతంగా తయారుచేసుకున్న ఇంజినే ఇటీవల నైసార్ ఉపగ్రహాన్ని చౌకగా రోదసిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్‌వీ రాకెట్‌లో ఉపయోగపడింది.

1998లో భారత్ అణు పరీక్షలు జరిపినప్పుడూ అమెరికా ఆగ్రహంతో ఊగిపోయింది. ఎడాపెడా ఆంక్షలు విధించింది. దీనివల్ల అనేక సాంకేతిక ప్రాజెక్టులకు అవరోధం ఏర్పడింది. ఉన్నపళంగా మన శాస్త్రవేత్తలను తమ సంస్థల నుంచి అమెరికా బయటకు పంపేసింది. దీంతో అనేక ప్రాజెక్టుల్లో తీవ్ర జాప్యం జరిగింది. భారత్ కొంతకాలం ఇబ్బందులు పడింది. తేజస్ ప్రాజెక్టు ఇందుకు ఉదాహరణ. ఆంక్షల కారణంగా ఈ స్వదేశీ యుద్ధవిమాన ప్రాజెక్టులో తీవ్ర జాప్యం జరిగింది. తొలుత ఉత్పత్తి చేసిన వేరియంట్లలో గగనతలంలోనే ఇంధనం నింపుకోవడం వంటి సౌకర్యాలు కొరవడ్డాయి. అయినా భారత శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు దీన్ని తట్టుకున్నారు. స్వదేశీ పరిష్కార మార్గాలతో సాంకేతిక అవరోధాలను అధిగమించారు. దీనివల్ల స్వదేశీ సాంకేతిక సత్తా మెరుగుపడింది. ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తిని నమ్ముకుంటే ఒరిగే ప్రయోజనాన్ని ఇవి కళ్లకు కట్టాయి. తాజాగా సుంకాల పేరుతో అమెరికా చేస్తున్న దాదాగిరీని కూడా ఇదే రీతిలో ఎదుర్కొంటే ఫలితం ఉంటుందన్నది చరిత్ర చెబుతున్న పాఠం!

## పాక్ సరిహద్దు తీవ్రవాదంపై భారత్‌కు చైనా మద్దతు

న్యూఢిల్లీ

షాంఘై సహకార సంస్థ సదస్సులో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ పలు ద్వైపాక్షిక అంశాలను చర్చించారు. ఇందులో చైనా సరిహద్దుల నుంచి భారత్‌లోకి చొరబడుతున్న పాక్ టెర్రరిస్టుల అంశాన్ని కూడా ప్రధాని మోదీ.. జిన్‌పింగ్ వద్ద ప్రస్తావించారు. అయితే దీనికి చైనా తన సంపూర్ణ మద్దతును భారత్‌కు ఇస్తున్నట్లు స్పష్టం? చేసింది.

ఈ విషయాన్ని భారత విదేశాంగ సెక్రటరీ విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ' జిన్‌పింగ్ వద్ద పాక్ ఉగ్రవాద కార్యకలాపాలను కూడా మోదీ ప్రస్తావించారు. ఇందుకు చైనా సానుకూలంగా స్పందించింది. టెర్రర్ కార్యకలాపాల వ్యతిరేకంగా భారత్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇస్తామని జిన్‌పింగ్ అన్నారు. ఎటువంటి ఉగ్రవాద చర్యల నిర్మూలనకైనా తమ మద్దతు ఉంటుందని జిన్‌పింగ్ అన్నారు. ఇరుదేశాలకు ప్రమాదంగా మారిన ఉగ్రవాద అంశాన్ని జిన్‌పింగ్ కూడా తీవ్రంగానే పరిగణిస్తున్నారు. ఉగ్రవాద నిర్మూలనకు భారత్‌కు తమ వంతు సహకారం అందిస్తామన్నారు' అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. టియాంజిన్ నగరంలో ఎస్‌సీవో సదస్సులో పాల్గొన్న మోదీ.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ప్రాంతీయ శాంతి, ఆర్థిక స్థిరత్వం, సరిహద్దు ఉద్రిక్తతల తగ్గింపు, సాంకేతిక రంగాల్లో సహకారం పెంచుకునే వంటి అంశాలపై చర్చలు జరిగాయి.వాణిజ్య, టెక్నాలజీ, రక్షణ రంగాల్లో ఒప్పందాలు చేసుకునే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

భారత్-చైనా మధ్య స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలు ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావం చూపుతాయి అని ప్రధాని మోదీ తెలపడంతో ఇరు దేశాల సంబంధాలు బలోపేతం కావడానికి అడుగులు పడ్డాయి. ఈ పర్యటన ద్వారా భారత్ తన ప్రాంతీయ ప్రాబల్యాన్ని చాటింది. ఇది భారత్-చైనా సంబంధాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశం ఉంది.

## 'ప్రొఫైల్ ' నకిలీ.. 'సైబర్' మకిలి

నకిలీ ప్రొఫైల్, సైబర్ వేధింపులు, ప్రొఫైల్ హ్యాకింగ్.. తీరు ఏదైనా సైబర్ నేరాల సంఖ్య భారత్‌లో ఏటా పెరుగుతూనే ఉంది. జనం డిజిటల్‌కు పెద్ద ఎత్తున మళ్లుతుండడం, అదే సమయంలో పూర్తిగా అవగాహన ఉండకపోవడం.. సైబర్ నేరగాళ్లకు కలిసి వస్తున్నాయి. ముఖ్యంగా ఆన్ లైన్ , సామాజిక మాధ్యమాల వేదికగా నకిలీ ఆన్ లైన్ ఖాతాలు తెరిచి చేస్తున్న మోసాలే ఎక్కువగా ఉంటున్నాయి.

ఇతర వ్యక్తులు, బ్రాండ్, సంస్థలా కనిపించడానికి నకిలీ ఆన్ లైన్ ఖాతా తెరిచి చేస్తున్న మోసాలు దేశంలో అధికంగా ఉంటున్నాయి. అక్రమంగా డబ్బు సంపాదించే లక్ష్యంతో వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, వివరాలను ఉపయోగించి సైబర్ నేరస్తులు ఇతరులను మోసం చేస్తున్నారు. గతేడాది ఇలాంటి ఘటనలు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఛి%ఎఎ%ఛ్టఛిటజీర్ఖు.జౌఠి.జీ%అ%) ద్వారా 39,846 నమోదయ్యాయి. నాలుగేళ్లలో ఈ తరహా మోసాలు మూడు రెట్లు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఎన్ సీఆర్‌పీ వేదిక ద్వారా సైబర్ వేధింపుల ఫిర్యాదులు మూడున్నర రెట్లు పెరిగి 39,077కు చేరాయి. ప్రొఫైల్ హ్యాకింగ్, గుర్తింపు చోరీ ఘటనలు మూడింతలకుపైగా అధికమై 38,295కు పెరిగాయి. ఆన్ లైన్ జాబ్, మ్యాట్రిమోనియల్ మోసాలు కూడా పెరుగుతూ ఉన్నాయి.

**కేసులు ఎన్నోరెట్లు..**

అధికారిక లెక్కల ప్రకారం గతేడాది దేశవ్యాప్తంగా 22 లక్షలకుపైగా సైబర్ సెక్యూరిటీ ఘటనలు నమోదు కావడం ఆందోళన కలిగించే అంశం. ఆన్ లైన్ , సామాజిక మాధ్యమాల ద్వారా మోసాలు 2020తో పోలిస్తే 2024 నాటికి దాదాపు మూడింతలయ్యాయి. మహిళలు, పిల్లలపై జరుగుతున్న సైబర్ నేరాల సంఖ్య రెండింతలకుపైగా పెరిగి గత ఏడాది 48,475కు చేరాయి. సైబర్ నేరస్తులు ఇతర దేశాల నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నట్టు వారు ఉపయోగించిన ఇంటర్నెట్ ప్రొటోకాల్ (ఐపీ) అడ్రస్‌లను బట్టి తెలుస్తోంది. సైబర్ క్రిమినల్స్ చాలా సందర్భాల్లో తప్పుడు లొకేషన్ , గుర్తింపుతో తప్పుదోవ పట్టిస్తున్నట్టు హోం మంత్రిత్వ శాఖ వర్గాలు గుర్తించాయి.

**కేటాయింపులు మూడింతలు..**

పౌరులు, వ్యాపారాలు, ప్రభుత్వానికి సురక్షిత సైబర్‌స్పేస్‌ను నిర్మించడానికి నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ (ఎన్ సీఎస్‌పీ)ని కేంద్రం తీసుకొచ్చింది. అలాగే దేశంలోని సైబర్‌స్పేస్‌ను జల్లెడ పట్టేందుకు, సైబర్ భద్రతా ముప్పులను గుర్తించడానికి నేషనల్ సైబర్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్ సీసీసీ) ఏర్పాటు చేసింది. డేటా సంరక్షణ కోసం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) చట్టం%-%2023 తీసుకొచ్చింది. ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ సైబర్ సెక్యూరిటీ మౌలిక వసతుల కోసం కేటాయించిన నిధులు 5 ఏళ్లలో మూడింతలకుపైగా పెరగడం గమనార్హం.

## 'వీధికుక్కల కేసుతో నేనిప్పుడు వరల్డ్ ఫేమస్'

తిరువనంతపురం: దేశ వ్యాప్తంగా చర్చాంశనీయమైన సుప్రీంకోర్టులో వీధి కుక్కల కేసు తనని వరల్డ్ ఫేమస్ చేసిందంటూ జస్టిస్ విక్రమ్ నాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ప్రపంచవ్యాప్తంగా పౌర సమాజం తనకు శుభాకాంక్షలు చెప్పడం మరిచిపోలేని అనుభూతిని ఇచ్చిందని అన్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ (ఎన్ఎస్ఎల్ఏ) నిర్వహించిన సమావేశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్న చిన్న పనులు కారణంగా నేను న్యాయవాద వర్గాల్లో ప్రసిద్ధి చెందాను. కానీ వీధికక్కల కేసు కారణంగా ఈ దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మొత్తం పౌర సమాజంలో నాకు గుర్తింపు ఇచ్చినందుకు వీధి కుక్కలకు కూడా నేను కృతజ్ఞుడను. ఈ కేసును నాకు అప్పగించినందుకు మా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గువాయ్‌కి నా కృతజ్ఞతలు. సుప్రీం తీర్పును సవరించడంతో జంతు ప్రేమికులతో పాటు శునకాల నుంచి కూడా తనకు శుభాకాంక్షలు, ఆశీస్సులు అందుతున్నట్లు సందేశాలు వచ్చాయన్నారు. వీధి కుక్కల దాడులు, రేబిస్ బారినపడి పలువురు మరణించిన ఘటనలపై మీడియాలో వచ్చిన కథనాలను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ క్రమంలో.. ఢిల్లీ ఎన్సీఆర్ లో వీధి కుక్కలన్నింటినీ డాగ్ షెల్టర్స్ కి తరలించాలని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆగస్టు 11న తీర్పు ఇచ్చింది. ఇందుకు ఆరు నుంచి ఎనిమిది వారాల గడువును ఢిల్లీ ప్రభుత్వానికి విధించిన సుప్రీం కోర్టు.. అవి మళ్లీ జనావాసాల్లోకి వస్తే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించింది. అదే సమయంలో శునకాల తరలింపును గనుక అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవంటూ జంతు ప్రేమికులను హెచ్చరించిది కూడా. ఈ నేపథ్యంలో ఈ తీర్పు సమంజసం కాదంటూ జంతు ప్రేమికులు ఆందోళనకు దిగారు. కొందరు(వీళ్లలో రాజకీయ ఇతర రంగాల ప్రముఖులు) సోషల్ మీడియాలో అభ్యంతరాలు వ్యక్తం చేయగా.. మరికొందరు నేరుగా కోర్టును ఆశ్రయించారు. దీనితో ఆదేశాలను పునఃపరిశీలిస్తానని హామీ ఇచ్చిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్.. ఈ పిటిషన్‌ను ముగ్గురు జడ్జిలతో కూడిన విస్తృత ధర్మాసనానికి బదిలీ చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దీన్ని విచారించింది.రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించింది.

# దాపు పుస్తక ఆవిష్కరణ,

ముఖ్యఅతిథిగా గోరేటి వెంకన్న ఎమ్మెల్సీ

**నల్గొండ ఆగస్టు 31 ప్రభాత సూర్య** ప్రకృతితో మమేకమై జీవన తాత్వికతను తన కవిత్వంలో నేర్పుగా ఆవిష్కరించగల కవి మునాసు వెంకట అని ప్రజా కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. సృజన సాహితీ ఆధ్వర్యంలో ఆదివారం గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసంలో నల్లగొండకు చెందిన ప్రముఖ కవి మునాసు వెంకట్ రచించిన దాపు కవితా సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా గోరటి వెంకన్న మాట్లాడుతూ అస్తిత్వ ఉద్యమాలలో దళిత బహుజన కవిత్వాన్ని సుసంపన్నం చేసిన కవుల్లో మునాసు వెంకట్ ముందు వరుసలో ఉంటాన్నారని అభిప్రాయపడ్డారు. దాపు కవిత్వ పుస్తకాన్ని విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆవిష్కరించారు. డాక్టర్ బెల్లి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ విమర్శకులు అంబటి సురేంద్ర రాజు మాట్లాడుతూ అట్టడుగు వర్గ జీవితాలతో అంతర్జాతీయ స్థాయి కవిత్వం రాసిన వారు మునాసు వెంకట్ అని కొనియాడారు. మరొక విమర్శకులు గుంటూరు లక్ష్మీ కవిత్వం రాసిన మునాసు వెంకట్ కవిత్వం తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం అజరామరం అన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కవి గాయక సిద్ధార్థ, బైరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, భానుశ్రీ కొత్వాల్,



పెరుమాళ్ళ ఆనంద్, అంబటి వెంకన్న, తుల శ్రీనివాస్, మేరెడ్డి యాదగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ కప్పల నరసింహకు ఘన నివాళి అర్పించిన సిపిఐ నాయకులు



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 31( ప్రభాత సూర్య )** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి కప్పల నరసింహ మృతదేహంపై పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చునగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జనగాం గ్రామ శాఖ నాయకులు మృతదేహంపై ఎర్రజెండా కప్పి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, కప్పల నరసింహ పార్టీ కోసం జీవితాంతం కృషి చేసిన నిజమైన కమ్యూనిస్ట్ కార్యకర్త అని, ఆయన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. గ్రామస్థులు, బంధుమిత్రులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంతిమ యాత్రలో నివాళులు అర్పించారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**గండిపేట్ : సూర్యా ప్రతినిధి** గణపతి నవరాత్రుల సందర్భంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి సంఘం సభ్యులు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలోని పద్మశాలి కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా సంగం సభ్యులు మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పద్మశాలి సంఘం ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారి గణపతి నవరాత్రులను నిర్వహించమన్నారు. నవరాత్రుల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. గణనాథుడు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత, ఉపాధ్యక్షులు వృదయ్ కుమార్ నేత , గద్దె శంకరయ్య నేత, ప్రధాన కార్యదర్శులు రాపోలు అశోక్ నేత , అంకం



గోపాల్ నేత, కోశాధికారి గాజుల రమేష్, ప్రధాన సలహాదారులు జక్క దుర్గేష్ ,గాజుల అనంతస్వామి, దాసరి నాందేవ్, శిరాందాస్ బుచన్న, సభ్యులు , నాగ శేఖర్, సతీష్, నన్న రమేష్, గజం నరసింహ, బిట్లా పాపయ్య , విశ్వనాథ్, శెట్టి అశోక్ ,ఎస్. సురేష్ కుమార్, మనోహర్, శ్రీను, సుబ్రహ్మణ్యం, నామాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## విఘ్నాలు తొలగించి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడు






గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించిన పంతం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ముదిరాజ్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 31 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథుడు సింహాసనం పై కూర్చున్న మహాగణపతి కి పూజలు భక్తుల సమక్షంలో సీనియర్ రిపోర్టర్ పంతం వెంకటేశ్వర్లు సతీమణి పద్మ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంతం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని అన్నారు. అందుకే ఆయనను విఘ్నేశ్వరుడు అంటారు. ఎంతోమంది దేవుళ్ళు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆది దేవుడిగా కొలుస్తారు. సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసిమెలిసి రెండవ రోజు మహాగణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు కమిటీ సభ్యులు శ్రీరాములు వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, రవికుమార్ యాదవ్, బాలరాజు, పవన్ కుమార్ యాదవ్, యూత్ కమిటీ సభ్యులు అఖిల్ వర్ధన్, కపిష్, సుజిత్, కిరణ్, సూర్య తేజ్, తరుణ్, సాయి సుజన్, సాత్విక్, జీవన్, ఆదిత్య, మహిళా భక్తులు వాణి, అనిత, స్వాతి అధిక సంఖ్యలో పాల్గొని నుంచి భారీ గణనాథునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతిరోజు సాయంత్రం ఏడున్నర గంటల నుండి పూజలు ప్రారంభం అవుతాయి కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా వెల్ఫేర్ కమిటీ సభ్యులు కోరారు.

# సర్వే సక్రమమేనా..?

**ఆదిలాబాద్ :** ఆగస్టు 16న జిల్లా కేంద్రంలో కురిసిన భారీ వర్షం కారణంగా ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలకు నష్టం జరిగింది. వరద నష్టంపై అధికారులు నిర్వహించిన సర్వే నివేదికలో పలు కాలనీల ప్రస్తావన లేకపోవడంతో స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కుండపోత వర్షం కారణంగా వాగులు, కుంటలు, నాళాలు పొంగి ప్రవహించడంతో పలు కాలనీలు జలమయం, పలు ఇళ్లు కూలిపోగా మరికొన్ని ఇండ్లు దెబ్బతిన్నాయి. కాలనీలు జలమయం కావడంతో వరద నీరు ఇండ్లల్లోకి చేరింది. ఇండ్లల్లోకి నీరు రావడానికి కారణాలపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని వివిధ శాఖల అధికారులను కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. కలెక్టర్ సూచనల మేరకు రెవెన్యూ, మున్సిపాలిటీ, ఇరిగేషన్ శాఖల అధికారులతో పాటు ప్రత్యేకాధికారి పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి సర్వే చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డులు ఉండగా 15 వార్డుల్లో వరదల ప్రభావం ఉందని, 254 ఇండ్లు వరద ప్రవాహానికి గురయ్యాయని సర్వేలో నిర్ధారించారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కుంటలు, వాగులు, నాళాల ఆక్రమణలతో వర్షం నీరు బయటకు పోవడానికి అవకాశం లేకపోవడంతో పాటు



చెరువుల బఫర్ జోన్‌లలో నిర్మాణాలు ఉండడంతో వరద నీరు కాలనీలు ఇండ్లలోకి ప్రవేశిస్తుందని అధికారులు నివేదికల్లో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను అధికారులు కలెక్టర్‌కు చూపించారు. చెరువులు, కుంటల నీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆక్రమణలు తొలగించాలని సూచించారు. పలు వార్డుల్లో మురుగు కాల్వలు నిర్మించడంతో పాటు నాళాలు వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎక్కువగా ప్రభావతమైన వార్డు నంబర్ 3లోని జీఎస్ ఎస్టేట్‌లోకి నీరు రాకుండా రిటేయినింగ్ గోడ నిర్మించాలని సూచించారు. ప్రత్యేకాధికారిగా ఉన్న జిల్లా యువజన, క్రీడలు అధికా మున్సిపాలిటీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారుల నిర్వహించిన సర్వేపై పలు కాలనీ వాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సర్వేలో వరద ప్రభావిత ప్రాంతాలను పూర్తిస్థాయిలో పొందుపర్చాలని కోరుతున్నారు. సర్వే నివేదికపై సమావేశం నిర్వహించిన కలెక్టర్ రాజర్షి షా బఫర్‌జోన్, నాళాల ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ ఫొటోలోని ప్రాంతం ఆదిలాబాద్ పట్టణంలోని ఆరో వార్డు. ఈ నెల 16న కురిసిన వర్షాలతో ఇక్కడ కుమ్మరికుంట కాలువ పొంగి ప్రవహించింది. మత్తడి ప్రాంతాలు ఆక్రమణలకు గురికావడంతో ఇండ్ల మధ్య నుంచి నడుం లోతుకు పైగా వరద ప్రవహించింది. పలు ఇండ్లల్లోకి నీరు ప్రవేశించగా ఒక ఇల్లు కూలిపోయింది. అధికారులు ఈ వార్డులో పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. బాధితుడికి రూ. 4 వేల ఆర్థికసాయంతో పాటు 10 కిలోల బియ్యం పంపిణీ చేశారు. సర్వేలో ఈ వార్డు ప్రస్తావన లేకపోవడం, ఇండ్లలోకి నీరు ప్రవేశించి నష్టం జరగడం లాంటి వివరాలు లేకపోవడంతో వార్డు వాసులు ఆందోళన చెందుతున్నారు.

## ప్రతీ ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి.. జగిత్యాల అదనపు కలెక్టర్

**జగిత్యాల :** సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. జగిత్యాల పట్టణంలో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ఆదివారం శాశ్వత బియ్యం దాతల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బీఎస్ లత చేతుల మీదుగా వాల్మీకి ఆవాసానికి 60 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచితంగా చక్కటి వసతి, భోజనం ఇతర సదుపాయాలు కల్పించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. వాల్మీకి ఆవాసానికి తమ వంతు సాయంగా ప్రతీ సంవత్సరం పిల్లలకు అవసరం అయిన బియ్యాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన శాశ్వత బియ్యం దాతల సభ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తారని అలాంటి వారందరికీ సహాయం

## ఓల్డ్ వీటి కాలని లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**నల్గొండ ఆగస్టు 31 ప్రభాత సూర్య** సందర్భంగా ప్రత్యేక పూజ , అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మీలు రాంబాబు వినోద, కుంభం జ్యోతి రెడ్డి రేగట్టే లింగస్వామి, గౌడ్, కిరణ్ కుమార్, రవీందర్, రూప, బాలాజీ, వెంకట్ రెడ్డి, మదన్ కుమార్, సునీత, లావణ్య, శోభారాణి, పద్మ, హైమావతి, రాఘవేందర్, రమేష్ యుగేందర్ తదితరులు పాల్గొన్నారు

## 18 వ వార్డులో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం




**చౌటుప్పల్. ఆగస్టు 31. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 18 వ వార్డు వార్డులో గణేష్ ఉత్సవ కమిటీచే అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ మాట్లాడుతూ.. అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహాదానం అని అన్నారు. అన్నప్రసాదం పంపిణీ చేయుట తమ పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహం దాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొజ్జగిరి మార్తమ్మ, మాజీ వార్డు సభ్యులు కాసోజు గోవర్ధన చారి, పెద్దగోని రమేష్ గౌడ్, బొజ్జ రాజు నరేష్, కామాదుల పోషకాలు, బొజ్జశివ, మహేష్,నాగార్జున, కాసోజు మధు కుమార్, ఓట్స్ రాజు, వల్లందాస్ యోగేష్, మహిళా భక్తులు పాల్గొన్నారు.౦

## ఘనంగా కంచరకుంట్ల రాంరెడ్డి జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్. ఆగస్టు 31. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ లక్కారం గ్రామ పరిధిలోని ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఆదివారం మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా జన్మదినం జరుపుకుంటున్న కంచరకుంట్ల రాంరెడ్డి మాట్లాడుతూ... తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల, అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, బొంగు జంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,గోపన్న బోయిన మహేష్ యాదవ్, పాలెం సుమన్ గౌడ్, వీరమల్ల సత్తయ్య గౌడ్, పాశం రాజేష్, అభిమానులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో మేక మృతి



**చౌటుప్పల్. ఆగస్టు 31. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని సుందరయ్య కాలనీ రోడ్ నెంబర్ 12 లో ఆదివారం వీధి కుక్కలు స్వైరవ్యహారం చేసి గర్భం దాల్చిన మేకపై విచక్షణ రహితంగా దాడి చేయాగ ఆ దాడిలో ఆ మేక అక్కడికక్కడే మృతి చెందినట్లు కాలనీవాసులు వాపోయారు. దీంతో కాలనీలోని పిల్లలు, పెద్దలు బయటకు రావడానికి జంకుతున్నారు.వీధి కుక్కల భారి నుండి తమను కాపాడాలని, వీధి కుక్కల నివారణకు తక్షణమే స్పందించి అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు అధికారులను, స్థానిక నాయకులను కోరుతున్నారు.

## ఖాజీపూర్ లో ఘనంగా అన్నదాన కార్యక్రమం




**మద్దూర్ ఆగస్టు 31 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని కాజీపూర్ గ్రామంలో ఆదివారం రోజు మద్దూర్ పట్టణ కేంద్రానికి చెందిన ఓ పత్రిక విలేఖరి విజయ్ కుమార్ చారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గణపతి కి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పెద్దలు పిల్లలు మహిళలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు నరసింహ చారి, శాంతి కుమార్, వెంకటేష్, నరసింహ, రెడ్డి, యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోక సమస్యల వలయంలో గ్రామాలు

-ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తం...
-డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,
-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ





**చౌటుప్పల్.ఆగస్టు 31.ప్రభాత సూర్య :** రాష్ట్రంలో ప్రత్యేక అధికారుల పరిపాలనలో గ్రామాలు అస్తవ్యాస్తంగా మరినాయని,గ్రామాల్లో సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ లు అన్నారు.ఆదివారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ... భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య పంతంగి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో స్థానిక సమస్యలపై సర్వే చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనలో నిధులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని,దీనితో సమస్యలతో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని అన్నారు. పంతంగి గ్రామంలో 10వ వార్డులో అండర్ డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు రోడ్ల మీదికి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గత 8 సంవత్సరాల క్రితం ఎస్సీ కమ్యూనిటీ హాల్ను, గౌడ కమ్యూనిటీ హాల్ ను శంకుస్థాపన చేసి పిల్లర్ల వరకు నిర్మాణం చేసి మధ్యలోనే ఆపివేయడం జరిగిందన్నారు.గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను అసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలేసారన్నారు. కూరగాయల మార్కెట్ ని నిర్మాణం చేసినా ప్రారంభానికి నోచుకోవడం లేదన్నారు.గ్రంథాలయం పనులు పూర్తి ఐనా కూడా ప్రారంభించడం లేదన్నారు. గ్రామంలో కొన్ని వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణం లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం నిధులను కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఇంకా అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గుడ్డేటి సూర్జిత్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్,గండని లక్ష్మీపతి,నత్తి నరేష్,గ్రామ నాయకులు నక్క లింగస్వామి, రొడ్డ రాజ్ పెరియార్,సిద్ధగోని శ్రీకాంత్,బోయ సాయి కిరణ్,నేరడి సన్నీ, బోయ నగేష్, పృథ్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు- మందుగుల బాలకృష్ణ

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 31( ప్రభాత సూర్య):** గ్రామపంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల్లో సమీపిస్తున్నందున నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండీ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నేతృత్వంలో నియోజకవర్గంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారము ప్రజాపాలనలో భాగంగా అనేక సంక్షేమ సామాజిక కార్యక్రమాలు చేపట్టటం ప్రజలకు అందివ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగానే ఆరు గ్యారెంటీలను అమలుపరుస్తూ నిరంతరం అణగారిన వర్గాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని భాగంగా మహాలక్ష్మి పథకము, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ లాంటి గొప్ప పథకాలతో ప్రజల ఆదరణ పొందిన కాంగ్రెస్ పార్టీని గెలిపించు విధంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని ముఖ్యమంత్రి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయము చారిత్రాత్మకమైన విషయమని యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నాయకులు రాచకొండ రమేష్ బాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,బీసీ సంఘం అధ్యక్షులు మారగోని శంకర్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య, నాయకులు ఉప్పల రాజయ్య, అంతటి స్వామి గౌడ్, బద్దుల యాదగిరి యాదవ్, దుర్గం వెంకటేష్, వలిగొండ శంకరయ్య, సింగం కృష్ణ, గునిగంటి రాజు గౌడ్, ఎండి వాజిద్, ఎండి హర్షద్. తదితరులు పాల్గొన్నారు.



# డి నాగారం కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా సిలువేరు గోపాల్

-చౌటుప్పల్ మండలం కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్



**చౌటుప్పల్.ఆగస్టు 31. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండలం, దేవలమ్మ నాగారంలో చౌటుప్పల్ మండలం కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాసు, కో కన్వీనర్ తాడూరు వెంకటేష్, సిలివేలు నరేష్ ల ఆధ్వర్యంలో ఆదివారం డి నగరం నూతన కుమ్మరి సంఘం అధ్యక్షుడు, నూతన కమిటీని ఎన్నుకొన్నారు. గ్రామ నూతన కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా సిలివేరు గోపాల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి గా సిలివేరు రమేష్, ఉపాధక్షుడుగా సిలివేరు లింగస్వామి, కోశాధికారిగా సిలివేరు సత్తయ్య,సహాయ కార్యదర్శిగా సిలివేరు పాండు, సహాయ కోశాధికారిగా ఆర్రురి శ్రవణ్, గౌరవ సలహా దారులుగా బొడ్డుపల్లి మల్లయ్య, సిలివేరు రామచంద్రం, సిలివేరు రాములు, సిలివేరు మంగయ్య, బొడ్డుపల్లి మైసయ్య, కార్యవర్గ సభ్యులుగా బిక్షం, నర్సింహా, అంజయ్య, ఎట్టయ్య, జంగయ్య, మల్లేశం లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ..ఒక్కరోజు ముందే అక్రమ అరెస్ట్.



**మర్రిగూడ ఆగస్టు 31.. (ప్రభాత సూర్య..)** మర్రిగూడ( మండలం పరిధిలో ఉన్న. సిఐటియు మండల నాయకులను ఆశా కార్యకర్తలను ఒక్కరోజు ముందే అరెస్టు చేయడం సరైనది కాదు. ప్రభుత్వ అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో పోరాటం ఆగదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ కోటి కమిషనర్ గారిని ఆశాల న్యాయమైన సమస్యలు పరిష్కరించుకోవడానికి. హైదరాబాద్ కు.రేపు వెళ్లే ఆశలను సిఐటియునాయకులను ఆదివారం పోలీసులు హౌస్.అరెస్టు చేయడం సరైనది కాదని అన్నారు. సంవత్సరాల నుండి గ్రామాల్లోని పేద ప్రజలకు మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ రకరకాల వ్యాధులను గుర్తిస్తూ ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు తగు చర్యలు ప్రజలకు చెప్తూ ప్రజల ఆరోగ్యాల కోసం అనేక సేవలు చేస్తున్న ఆశలను ఈ రాష్ట్ర పాలకులు గుర్తించకపోవడం వారిని చిన్నచూపు చూస్తున్నారు. అందుకోసం సెప్టెంబర్ ఒకటి సోమవారం చలో కమిషనర్ కార్యాలయం హైదరాబాద్కు వారి న్యాయమైన సమస్యలు ప్రభుత్వానికి చెప్పాలని అనుకుంటే అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ వివిధ సమస్యలపై వెళుతుంటే అరెస్టు చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్వోజు రామలింగాచారి మట్టం భాగ్యమ్మ జంపాల వసంత ఏర్పుల పద్మ.లప్పంగి దుర్గమ్మ లపెంగి తబిత యాదమ్మ పాల్గొన్నారు

# గణమైన గణేషుని కి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గణేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 31 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల కాకతీయ నగర్, సాయి నగర్, మహంకాళి నగర్, వెంకటపాపయ్య నగర్, తంగరాజు బస్తి, పాపమ్మ బస్తి, పంచమి కాలని, పీజేఆర్ నగర్ పేస్ 1,2 తదితర కలోనిలల్లో కొలువైన వినాయక మండపాల కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ గణేషుణ్ణి దర్శించుకొని అన్నసమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు అంగరంగ వైభవంగా ఆల్విన్ కాలనీ డివిజన్ లో నిర్వహించడంతోపాటు అన్నసంతర్పణ నిర్వహించడం ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ఇంతటి ప్రేమ ఆప్యాయత చూపిన కాలనీ సబ్యులకు ప్రత్యేకించి దాన్యవములు తెలుపుతూ ఆ వినాయకుని కృప మన అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగమేష్, రవి, ముజీబ్, లాలన్, వెంకటకృష్ణ, రవీందర్, తాయప్ప, యాదగిరి, వేలు, రాంచెదర్, గణేష్, మధు, ఎదుపాయల శ్రీను, రాము, సిల్వరాజ్, శ్రీను, అంజి తదితరులతోపాటు, కాలనీ సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ధర్మపుర్ లో ఐలమ్మ విగ్రహా భూమిపూజ చేసిన గ్రామ అధ్యక్షులు జంగయ్య

?? ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి ? కేతూరి శివన్న



**మహబూబ్నగర్, ఆగష్టు 31( ప్రభాత సూర్య ):** మహబూబ్నగర్ జిల్లా ధర్మపుర్ గ్రామంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై వీరోచితంగా పోరాడిన వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహా భూమిపూజకు ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపిటీసి రవీందర్ రెడ్డి,మేఘారెడ్డి,పండుగల సాయన్న రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ , రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. చాకలి ఐలమ్మ విగ్రహా భూమిపూజ గ్రామ అధ్యక్షులు జంగయ్య చేయడం జరిగింది. ఈసందర్భంగా కేతూరి శివన్న మాట్లాడుతూ దొరలపై రజాకార్లపై పోరాటం చేసి లక్షల ఎకరాల భూమిని తాడిత పీడిత ప్రజలకు పంచి పెట్టిన మహనీయురాలు చాకలి ఐలమ్మ. ఆ తల్లిని తెలంగాణ తల్లిగా ప్రకటించాలని ఏనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి , జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష, ఉద్యోగుల సంఘం నాయకులు సతీష్ కుమార్, నరేష్ పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మైబు, గ్రామ రజక సంఘం నాయకులు రమేష్, శ్రీనివాస్, రాంపూర్ యాదయ్య, ఆంజనేయులు, రాఘవేంద్ర, తుపాకుల చంద్రుడు, ఆంజనేయులు టీఆర్ఎస్ మండల నాయకులు విజయ్ గౌడ్,ఆలూరి ఆంజనేయులు , పోలిస్ కుమార్, మల్లేష్ మేస్త్రి ,బుచ్చన్న ,బోల యాదయ్య మరియు పోలీసు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వముఖ యూత్ అసోసియేషన్ చే అన్న ప్రసాద వితరణ



**చౌటుప్పల్. ఆగస్టు 31. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శ్రీ విశ్వముఖ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం తేలుకుంట్ల కృష్ణమూర్తి వసంత దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దండ అరుణ్ కుమార్, బత్తుల విప్లవ కుమార్, దేపరాజు, పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల శ్రీశైలం, కాంశెట్టి శైలజ భాస్కర్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, వారి చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ముటుకులోజు శ్రావణ చారి, కార్యదర్శి మెండే రాజేష్, కోశాధికారి మెండే మహేష్, కార్యవర్గ సభ్యులు, బీసీ కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

-యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయరాములు



**చౌటుప్పల్. ఆగస్టు 31. ప్రభాత సూర్య :** సెప్టెంబర్1, 2004 నుండి అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రంలో బోయ రాములు మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 10 గంటలకు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. అలాగే మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాదులోని ఆర్ టీ సీ కళాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జే ఏ సీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభకు కూడా హాజరై విజయవంతం చేయాలని పత్రికకి కోరారు.

## గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, ఆగస్ట్ 31 (ప్రభాత సూర్య) :**కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ శ్రీశ్రీనగర్, ఇంద్ర నగర్ లో స్థానిక గణేష్ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహా, శ్రీ శ్రీ నగర్ అధ్యక్షుడు దుర్గేష్, జనరల్ సెక్రెటరీ కిట్టు, ఇంద్రనగర్ మాజీ అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి, క్యాషియర్ రాజు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, మురళి యాదవ్, మాదరి శ్రీనివాస్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గజముఖ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ డివిజన్ పరిదిలో లో నీ అయ్యప్ప సొసైటీ లో నీ గజముఖ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమం అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా గజముఖ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమ దాతలు మరియు జై హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# పలు వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఆగస్ట్ 31 (ప్రభాత సూర్య) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 7సి బ్లాక్,8బి బ్లాక్,17సి బ్లాక్, 21సి సంజయ్ పూరి స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డినీ, ఇతర నాయకులను వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు మహాగణపతి స్వామి ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజిరెడ్డి, రమేష్ యాదవ్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వావిళ్ల బగ్గయ్య, మాయ బాలనర్శయ్య, డాకురి అక్కిరెడ్డి,



కర్ల తిరుపతి రెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట రమణ, నరేందర్ రెడ్డి, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, అమర్నాథ్, లక్ష్మారెడ్డి, సురేష్, శ్రీను మేస్త్రి, ఉపేందర్, మహేందర్ రెడ్డి, యాదగిరి వడ్డెర, మల్ల రెడ్డి, వెంకట్ రెడ్డి, అనిల్, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, శోభా కృష్ణారెడ్డి, నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన భాజపా శ్రేణులు

**చౌటుప్పల్, ఆగస్టు 31, ప్రభాత సూర్య:** ప్రధాని మోదీ ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 28, 29 బూత్ లలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ భాజపా శ్రేణులతో కలిసి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 125వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిభాసేతు పోర్టల్ ఆవిష్కరించడం శుభ పరిణామమని ఈ పోర్టల్ వలన ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణులైన ప్రతిభావంతులకు కంపెనీలలో నియామకాలు జరిగే విధంగా వెంటనే ఉద్యోగాల కల్పన దిశగా ఈ పోర్టల్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా సూర్యుని నుండి వచ్చే కాంతితో సోలార్ పవర్ తోటి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు పర్నే శ్రీనివాస్ రెడ్డి, కడారి ఐలయ్య యాదవ్, ఊదరి రంగయ్య, పర్నే అంజిరెడ్డి, తొర్పునూరి నరసింహ గౌడ్, పల్లె వెంకట్ రెడ్డి, ఎర్రగోని మల్లేశం, పర్నే



శేఖర్ రెడ్డి, బంగారు రమేష్, పోలేపల్లి భాస్కర్, బోసి కృష్ణ, పిల్ల శ్రీధర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై నిరసన తెలిపిన బీజేపీ నాయకులు

**చౌటుప్పల్.ఆగస్టు 31. ప్రభాత సూర్య :** బీహార్ లో జరిగినటువంటి ఎన్నికల అధికార యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో చౌటుప్పల్ మండల బిజెపి నాయకులు జాతీయ రహదారిపై ఆదివారం తమ నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి, మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్,జిల్లా ఉపాధ్యక్షుడు శాగ చంద్ర శేఖర్ రెడ్డి,దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,



ఉడుగు యాదయ్య గౌడ్, ఉడుగు వెంకటేశం గౌడ్, కట్ట కృష్ణ,





పొట్టబతిని బాలరత్నం, గోషక పురుషోత్తం, లాగ్గోని పాండు, దిండు భాస్కర్ గౌడ్, పబ్బతి శేఖర్ గౌడ్, ఎల్లంకి పాండు గౌడ్, దేవేందర్ గౌడ్, పందుల శరత్ తదితరులు పాల్గొన్నారు

# వడ్డెర యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**గట్టుప్పల్ ప్రభాతసూర్య31** నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో వడ్డెర యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో గణేశ మండపం వద్ద భక్తి శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టుప్పల్ ఎస్సై ఎం.సంజీవరెడ్డి విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గణేశ చవితి సందర్భంగా యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయం. అన్నదానం కన్నా గొప్ప దానం మరొకటి లేదు. సమాజంలో అందరూ సత్సంకల్పాలతో ముందుకు వెళితే గ్రామాల అభివృద్ధి, సౌహార్దం మరింత బలపడతాయి" అని అన్నారు. అనంతరం వడ్డెర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గట్టుప్పల్ ఎస్సై ఎం సంజీవరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో



గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, వడ్డెర యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నర్ర రాజు, నర్ర శ్రీను, నర్రా రామ్, నర కృష్ణ, తంగెళ్ల రమేష్, తంగేళ్ల చంటి, తంగేళ్ల



ప్రశాంత్, నర మహేష్, నర్ర శ్రీను, నర్ర శివ,నర్ర నేపాల్, నర్ర రాజు, నర్ర శివ, నర్ర వంశీ, ఓర్స్ రమేష్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివన్నగూడెం లో విషాదం ఆపరేషన్ విఫలమై బాలుడు మృతి





**మర్రిగూడ ప్రభాత సూర్య31** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బెల్లం అబ్బయ్య స్వరూపల పెద్ద కుమారుడు గత రెండు సంవత్సరాలుగా తల సంబంధిత సేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ఆపరేషన్ ఖర్చు ?25 లక్షల వరకు అవుతుందని వైద్యులు తెలియజేయగా, ప్రభుత్వం ?20 లక్షలు భరిస్తామని, మిగతా ?5 లక్షలు కుటుంబం భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన ఇందుర్తి గ్రామానికి చెందిన ఎన్నారై కుంభం శ్రీనివాస్ రెడ్డి గారు ఆ మొత్తాన్ని భరించేందుకు ముందుకొచ్చారు. అయితే వైద్యపరంగా 182 రక్తం బాటీలు ఎక్కించి ప్రయత్నాలు చేసినప్పటికీ 30వ తేదీ రాత్రి 11 గంటలకు ఆ బాలుడు



దుర్మరణం పాలయ్యాడు. మరుసటి రోజు (31వ తేదీ) మృతదేహాన్ని స్వగ్రామమైన శివన్నగూడెంకి తీసుకొచ్చారు. అనంతరం శోకసంద్రంలో అంత్యక్రియలు స్వగ్రామంలో నిర్వహించారు గ్రామ ప్రజలు చెబుతున్న వివరాల ప్రకారం, కుటుంబం తీవ్ర దారిద్ర్యంలో ఉంది, స్వంత ఇల్లు కూడా లేకపోవడంతో టెంట్ కింద నివసిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బాలుడి మరణం కుటుంబాన్ని మరింత కృంగదీసింది. గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు కలసి ప్రభుత్వం వెంటనే ముందుకొచ్చి కుటుంబానికి అండగా నిలవాలని, సాయం అందించాలని కోరుతున్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 31( ప్రభాత సూర్య):** బీహార్ లో జరిగినటువంటి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత ప్రదాని నరేంద్రమోడీ మాతృమూర్తి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నారాయణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, జిల్లా నాయకులు వెంకట చారి, వంగరి రఘు, లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గౌల్లూరు యాదగిరి చిలువేరు వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి, సురివి వెంకటేష్ గౌడ్, కట్కూరి లక్ష్మీ వెంకటేష్, మండల కార్యదర్శి కోడూరు బీరయ్య, నరి నరసింహ, జక్కర్తి నరసింహ, వీరమల్ల జంగయ్య, ఇంద్రసేనారెడ్డి ఉప్కాగులగిరి, మంజునాథ్ రెడ్డి, కరెంటు ఓతు రమేష్ మారసాని సాయి పొట్ట యాదయ్య, శ్రావణ్ కోగూరు, మెగావత్ రాజు,గూని అశోక్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## అంతంపేట నామపురం రహదారి మరమ్మతులు చేయాలని బీజేపీ డిమాండ్



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 31** నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట నుండి నామపురం గ్రామాన్ని కలిపే రహదారి దయనీయ స్థితిలో ఉందని బీజేపీ పార్టీ మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నామపురం, అంతంపేట గ్రామాలు ఒకే ఎంపీటీసీ పరిధిలో ఉన్నప్పటికీ, ఈ రహదారి పాడైపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల రాకపోకలు, విద్యార్థుల ప్రయాణం, రైతుల రవాణా కష్టసాధ్యమైందని వాపోయిన వారు, ఈ రహదారిని గౌరవ ఎమ్మెల్యే వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో గట్టుప్పల్ మండల బిజెపి అధ్యక్షుడు రావుల ఎల్లప్ప గారు జిల్లా కార్యవర్గ సభ్యులు కప్పే దుర్గయ్య జిల్లా కార్యవర్గ మాజీ సభ్యులు చిలువేరు దుర్గయ్య మండల ప్రధాన కార్యదర్శి ఇడం రాజు బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు విరమళ్ళ రాజు గౌడ్ మండల నాయకులు మాధగోని భిక్షం శక్తి కేంద్ర సహాయ ఇంచార్జి మాధగోని రాజు గౌడ్ పాల్గొనడం జరిగింది

## నవరాత్రుల సందర్భంగా గణేష్ మండపాలను సందర్శించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 31 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, పాపిరెడ్డి నగర్ లో ఏకదంతా యూత్ అసోసియేషన్ కమిటీ వారు ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల్లో వినాయకుని పూజ కార్యక్రమంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి" స్వామివారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించి, భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాపిరెడ్డి యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**చౌటుప్పల్.ఆగస్టు 31. ప్రభాత సూర్య :**చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం హనుమాన్ నగర్ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం పప్పు రవీందర్ గౌడ్ ధనమ్మ దంపతుల కుమారుడు పబ్బు వినోద్ పూజ దంపతులు అన్న ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని అన్నదానం చేసిన అన్నదాతలను ఆయన అభినందించాడు.ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షుడు తడక అమర్,18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,గిర్కాటి నిరంజన్ గౌడ్, పాశం సంజయ్ బాబు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, కాసోజు గోవర్ధన చారి, విగ్రహం దాత ఉడుత శ్రీశైలం దంపతులు, ఉడుత శ్రీకాంత్, పిల్లలమర్రి చంద్రమౌళి, కాసోజు లింగాచారి, కాసోజు మధు, తాడూరి పరమేశ, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మెట్టు రామచంద్రారెడ్డి, పబ్బు సాయికుమార్, పబ్బు నిహాన్, పబ్బు రుద్విక్ గౌడ్, సోను,రాజు, యోగి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# ట్యాబ్లెట్ పీసీల మార్కెట్ డౌన్

## సెప్టెంబర్‌లో సెలవులున్నాయా? ట్రేడింగ్ ఆగుతుందా?



వినాయక చవితితో ఆగస్టు నెలాఖరులో ప్రారంభమైన పండుగ సీజన్ సెప్టెంబర్, అక్టోబర్ వరకు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో చాలా మంది ఇన్వెస్టర్లు తదుపరి స్టాక్ మార్కెట్ సెలవుల గురించి ఆలోచిస్తున్నారు. సెప్టెంబర్ నెలలో ఏమైనా సెలవులు ఉన్నాయా.. ఎన్ని రోజులు ట్రేడింగ్ అందుబాటులో ఉంటుంది? అన్న సందేహాలుంటే ఈ కథనంలో తెలుసుకోండి. గణేష్ చతుర్థి సందర్భంగా ఆగస్టు 27 బుధవారం స్టాక్ మార్కెట్‌కు సెలవు వచ్చింది. తదుపరి మార్కెట్ సెలవు సెప్టెంబర్ లో కాకుండా అక్టోబర్ లో వస్తుందని ఇన్వెస్టర్లు గమనించాలి. అయితే, రెగ్యులర్ వారాంతపు సెలవులను పరిగణనలోకి తీసుకుంటే, సెప్టెంబర్ నెలలో ఎనిమిది రోజులు భారత స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ అందుబాటులో ఉండదు. వారాంతాలు మినహా అక్టోబర్ లో మూడు రోజుల పాటు ఎన్‌ఎస్‌ఈ, బీఎస్‌ఈ రెండు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు ట్రేడింగ్ కు మూతపడతాయని ఇన్వెస్టర్లు గమనించాలి. దసరా, దీపావళి, బలిప్రతిపాద వంటి పండుగ రోజులతో పాటు గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతీయ సెలవు దినాలను ఈ సెలవుల్లో చూడవచ్చు.

## యాప్‌లపై కొరడా.. ప్లే స్టోర్ నుంచి 77 డేంజరెస్ యాప్‌లు తొలగింపు..!



యాప్‌లపై టెక్ దిగ్గజం గూగుల్ కొరడా ఝుళిపించింది. ప్లే స్టోర్ నుంచి గూగుల్ 77 ప్రమాదకరమైన యాప్‌లను తొలగించింది. ఆయా యాప్‌లన్నీ వినియోగదారుల భద్రత, గోప్యతకు ముప్పుగా మారడంతో చర్యలు తీసుకున్నది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. గూగుల్ గత సంవత్సరం సుమారు 40 లక్షల యాప్‌లను తొలగించింది. సగటున ప్రతిరోజూ 11వేల యాప్‌లను ప్లే స్టోర్ నుంచి వేటు వేసింది. నివేదిక ప్రకారం.. తొలగించబడిన యాప్‌లలో సగానికి పైగా డేటా భద్రత, గోప్యతా నియమాలను ఉల్లంఘిస్తున్నాయని తేలింది. గూగుల్ గత సంవత్సరం యాప్ ప్లబిషింగ్‌కు సంబంధించి కఠినమైన నియమాలను అమలు చేస్తామని ప్రకటించింది. ఇప్పుడు దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 2024 ప్రారంభం నాటికి ప్లే స్టోర్‌లో ఉన్న దాదాపు సగం యాప్‌లను తొలగించారు. గూగుల్ ఈ సంవత్సరం దాదాపు 1.55 లక్షల డెవలపర్ ఖాతాలను కూడా బ్లాక్ చేసింది. కంపెనీ ఇప్పుడు సైడ్‌లోడెడ్ యాప్‌లపై కఠినమైన చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడు ధ్రువీకరణ ప్రక్రియ ద్వారా వెళ్లే డెవలపర్స్ మాత్రమే యాప్‌లను ప్రచురించగలరని గూగుల్ చెబుతోంది. ప్లే స్టోర్ నుంచి ఒక యాప్ అదృశ్యమైతే.. దాని అర్థం డెవలపర్ దాన్ని తీసివేసినట్లు కాదని గూగుల్ వినియోగదారులను హెచ్చరించింది. తరచుగా దీనికి కారణం యాప్ నియమాలను ఉల్లంఘించడమే. అయితే, యాప్ ఇప్పటికే మీ ఫోన్‌లో ఉంటే.. అది రన్ అవుతూనే ఉంటుంది. కానీ, అది మరిన్ని అప్‌డేట్‌లు అందవు. యాప్ ప్రమాదకరమైనదిగా తేలితే.. ప్లే ప్రొటెక్ట్ దాన్ని అన్ ఇన్‌స్టాల్ చేయమని హెచ్చరిస్తుంది అని కంపెనీ స్పష్టం చేసింది. కానీ, అలాంటి హెచ్చరిక రాకపోతే యాప్ భద్రతా అప్‌డేట్స్ లేకుండా మీ ఫోన్‌లో రన్ అవుతూనే ఉంటుంది. యూజర్లు సురక్షితంగా డౌన్‌లోడ్ చేసుకునే అలవాటును మార్చుకోవాలని నిపుణులు అంటున్నారు. యాప్‌లను డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడు అనుమతులను తనిఖీ చేయాలని.. రివ్యూలను చదవాలని.. విశ్వసనీయ డెవలపర్‌ల నుంచి మాత్రమే యాప్‌లను ఇన్‌స్టాల్ నివేదిక పేర్కొంది. ఆండ్రాయిడ్ అథారిటీ నివేదిక ప్రకారం.. గూగుల్ ప్రస్తుతం ప్లే స్టోర్‌లో కొత్త 'అన్‌ఇన్‌స్టాల్' బటన్‌ను పరీక్షిస్తోంది. ఈ బటన్ యాప్ పేజీలో నేరుగా కనిపిస్తుంది. తద్వారా వినియోగదారులు తమ ఫోన్ నుంచి ఏదైనా యాప్‌ను వెంటనే తీసివేసే అవకాశం ఉంది.

### ప్రథమార్ధంలో 32.3 శాతం క్షీణత
### మార్కెట్ లీడరుగా శాంసంగ్
### ఐడీసీ నివేదికలో వెల్లడి



**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఏడాది ప్రథమార్ధంలో దేశీయంగా ట్యాబ్లెట్ పీసీల మార్కెట్ 21.5 లక్షల యూనిట్లకు పరిమితమైంది. గతేడాది ఇదే వ్యవధితో పోలిస్తే 32.3 శాతం క్షీణించింది. మార్కెట్ రీసెర్చ్ సంస్థ ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) రూపొందించిన వరల్డ్‌వైడ్ క్వార్టర్లీ పర్సనల్ కంప్యూటింగ్ డివైజ్ ట్రాకర్ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అమ్మకాలు నెమ్మదించినప్పటికీ 41.3 శాతం మార్కెట్ వాటాతో శాంసంగ్ అగ్రస్థానంలో కొనసాగగా, 12.3 శాతంతో లెనొవొ రెండో స్థానంలో నిల్చింది. 11.8 శాతం మార్కెట్ వాటాతో యాపిల్ మూడో స్థానంలో ఉంది. "భారత్‌లో ట్యాబ్లెట్ మార్కెట్ (డిటాచబుల్, స్లేట్ ట్యాబ్లెట్స్ కలిపి) 2025 ప్రథమార్ధంలో 21.5 లక్షల యూనిట్లుగా నమోదైంది. వార్షికంగా చూస్తే 32.3 శాతం తగ్గింది. 2025 రెండో త్రైమాసికంలో మార్కెట్ గణనీయంగా నెమ్మదించింది. వార్షిక ప్రాతిపదికన 42.1 శాతం క్షీణించింది. 2025 తొలి త్రైమాసికంలో 18.4 శాతం నెమ్మదించింది" అని ఐడీసీ నివేదిక తెలిపింది. డిటాచబుల్ ట్యాబ్లెట్ సెగ్మెంట్ వార్షికంగా 18.9 శాతం పెరగ్గా, స్లేట్ ట్యాబ్లెట్ విభాగం గణనీయంగా 44.4 శాతం క్షీణించడంతో మొత్తం అమ్మకాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది. కమర్షియల్ సెగ్మెంట్‌లో 47.9 శాతం, వినియోగదారుల సెగ్మెంట్‌లో 37.6 శాతం వాటాతో శాంసంగ్ అగ్రస్థానంలో నిల్చింది. ప్రభుత్వ రంగానికి సంబంధించిన విద్యా ప్రాజెక్టులతో పాటు ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా దూకుడుగా విక్రయ వ్యూహాలు అమలు చేయడం ఇందుకు తోడ్పడింది. 2025 రెండో త్రైమాసికంలోనూ 40.8 శాతం మార్కెట్ వాటాతో శాంసంగ్ ఆధిపత్యం కొనసాగించింది. యాపిల్‌కు కొత్త మోడల్స్ దన్ను కమర్షియల్ సెగ్మెంట్‌లో ఇటు చిన్న, మధ్య తరహా సంస్థలతో పాటు అటు కంపెనీల విభాగంలోనూ లెనొవొ మెరుగ్గా రాణించింది. మొత్తం మార్కెట్లో 12.3 శాతం వాటా దక్కించుకుంది. ఇక 11.8 శాతం మార్కెట్ వాటాతో యాపిల్ మూడో స్థానంలో నిల్చిందని ఐడీసీ నివేదిక తెలిపింది. కన్జూమర్ సెగ్మెంట్‌లో యాపిల్ వాటా 14.4 శాతంగా నిల్చింది. కొత్త ఐప్యాడ్ మోడల్స్, విద్యార్థులకు డిస్కౌంట్ ప్రోగ్రాంలు ఇందుకు తోడ్పడ్డాయి. కమర్షియల్ సెగ్మెంట్లో కంపెనీ వాటా 7.3 శాతానికి పెరిగింది. అటు ఐడీసీ అంచనాల ప్రకారం షావోమీ, ఏసర్ మార్కెట్ వాటాలు వరుసగా 11.4 శాతం, 9.1 శాతంగా ఉన్నాయి. ట్యాబ్లెట్ పీసీ సెగ్మెంట్లో ఏసర్ అత్యధికంగా నష్టపోయింది. అమ్మకాలు 73 శాతం క్షీణించాయి.

## ఐటీఆర్ నుంచి క్రెడిట్ కార్డుల వరకు..! సెప్టెంబర్ ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఇవే..!

ఈ ఆర్థిక సంవత్సరంలో మరో నెల గడిచిపోయింది. రేపటి నుంచి సెప్టెంబర్ మాసం మొదలుకానున్నది. సెప్టెంబర్ నుంచి పలు రూల్స్ మారనున్నాయి. మారనున్న నిబంధనలు రోజువారీ జీవితంపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయి. సెప్టెంబర్ నెలలో ఆదాయపు పన్ను రిటర్న్‌లు, యూపీఎస్, క్రెడిట్ కార్డులకు సంబంధించిన నియమాలను మారనున్నాయి. అలాగే, ఎల్‌పీజీ ధరలు సైతం మారే సూచనలున్నాయి. రేపటి నుంచి కొత్తగా మారనున్న రూల్స్ ఏంటో తెలుసుకుందాం రండి..! ఐటీఆర్ దాఖలు చేసేందుకు చివరి తేదీ జులై 30 కాగా.. ఆదాయపు పన్నుశాఖ సెప్టెంబర్ వరకు పొడిగించింది. తప్పనిసరిగా సెప్టెంబర్ 15 లోపు ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది.

**యూపీఎస్–ఎన్‌పీఎస్**



యూపీఎస్ఎన్‌పీఎస్ అంటే నేషనల్ పెన్షన్ సిస్టమ్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సెప్టెంబర్ 30లోగా ఏకీకృత పెన్షన్ స్కీమ్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. గతంలో జూన్ 30 వరకు గడువు ఉండగా.. సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగించారు.

**క్రెడిట్ కార్డ్ రూల్స్**

ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్‌బీఐ ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల రూల్స్‌ను మార్పులు చేసింది. సెప్టెంబర్ ఒకటి నుంచి ఈ మార్పులు అమలులోకి రానున్నాయి. రూల్స్ ప్రకారం కొన్ని కార్డుల రివార్డ్ పాయింట్ల నిబంధనలను సవరించింది. ఇకపై డిజిటల్ గేమింగ్, ప్రభుత్వ వెబ్‌సైట్లలో లావాదేవీలపై రివార్డ్ పాయింట్ల పొందలేరు.

**ఎల్‌పీజీ గ్యాస్ ధర..**

సెప్టెంబర్ ఒకటి నుంచి ఎల్‌పీజీ గ్యాస్ ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉంది. ప్రతినెలా ఒకటో తేదీన చమురు కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సవరించే విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేపు ఎల్‌పీజీ ధరలు మారే అవకాశం ఉంది. అలాగే, సీఎన్‌జీ, పీఎన్‌జీ, జెట్ ఇంధన ధరల్లో కూడా మార్పులు ఉండే అవకాశం ఉంది. చమురు కంపెనీలు ధరలు పెంచడం, తగ్గించడం లేదకపోతే యథావిధిగా కొనసాగించే అవకాశం ఉంటుంది.

# బీభత్సం సృష్టించిన రింకూ సింగ్.. ఇక ఆ జట్లకు మూడినట్లే!



ఉత్తర్‌ప్రదేశ్ టీ20 లీగ్ 2025లో టీమిండియా విధ్వంసకర బ్యాటర్ రింకూ సింగ్ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. ఎన్నో అనుమానాల నడుమ (బ్యాటింగ్ నైపుణ్యంపై) ఈ లీగ్ బరిలోకి దిగిన రింకూ.. తనలోని అత్యుత్తమ టాలెంట్‌ను వెలికి తీసి, తనెంత విలువైన ఆటగాడో మరోసారి జనాలకు రుచి చూపించాడు. ఫినిషర్ అన్న బిరుదుకు రింకూ మరోమారు సార్ధకత చేకూర్చాడు. ఈ లీగ్‌లో ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడిన రింకూ.. 170కి పైగా స్ట్రయిక్‌రేట్‌తో, 59 సగటున సెంచరీ, 2 హాఫ్ సెంచరీల సాయంతో 295 పరుగులు చేశాడు. ఇందులో 20కి పైగా ఫోర్లు, 20కి పైగా సిక్సర్లు ఉన్నాయంటే రింకూ విధ్వంసం ఏ రేంజ్‌లో సాగిందో ఇట్టే అర్ధమవుతుంది. గోరఖ్‌పూర్ లయర్స్‌పై రింకూ చేసిన 45 బంతుల శతకం సీజన్ మొత్తానికే హైలైట్‌గా నిలిచింది. తాజాగా రింకూ సృష్టించిన బీభత్సకాండ చూసిన తర్వాత ఆసియా కప్‌లో పాల్గొనే జట్ల బౌలర్లు బెదిరిపోతుంటారు. కాశీ రుద్రాస్‌తో నిన్న జరిగిన మ్యాచ్‌లో రింకూ శివాలెత్తిపోయాడు. కేవలం 48 బంతుల్లో 6 సిక్సర్లు, 6 బౌండరీల సాయంతో అజేయమైన 78 పరుగులు చేసి తన జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఈ ఇన్నింగ్స్‌లో రింకూ గేర్ మార్చిన తీరు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. 26 పరుగులకే తన జట్టు 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉండగా రింకూ ఎంట్రీ ఇచ్చాడు. తొలుత అతి నిదానంగా ఆడిన రింకూ.. ఆతర్వాత ఒక్కసారిగా పేట్రేగిపోయాడు. తానెదుర్కొన్న 48 బంతుల్లో తొలి 20 బంతుల్లో కేవలం 7 పరుగులే చేసిన రింకూ.. ఆతర్వాత పెను విధ్వంసం సృష్టించాడు. తర్వాతి 28 బంతుల్లో ఏకంగా 71 పరుగులు రాబట్టాడు. తానెదుర్కొన్న చివరి 11 బంతుల్లో రింకూ 4 ఫోర్లు, 5 సిక్సర్లు బాది మరో 26 బంతులు మిగిలుండగానే మ్యాచ్‌ను ముగించాడు. రింకూ సృష్టించిన ఈ బీభత్సకాండ ఐపీఎల్‌లో యశ్ దయాల్‌ను చీల్చిచెండాడిన (5 బంతుల్లో 5 సిక్సర్లు) వైనాన్ని గుర్తు చేసింది. తర్వలో ఆసియా కప్ ప్రారంభం కానుండగా.. రింకూ ప్రత్యర్థులను ఇప్పటినుంచే భయపెడుతున్నాడు. వాస్తవానికి రింకూను ఆసియా కప్‌కు ఎంపిక చేయకూడదనే చర్చ నడిచింది. ఇటీవలి కాలంలో అతను చెప్పుకోదగ్గ ఒక్క ప్రదర్శన కూడా చేయకపోవడమే ఇందుకు కారణం. రింకూ స్థానంలో ఆల్‌రౌండర్‌నో లేక శ్రేయస్ అయ్యర్‌నో ఎంపిక చేయాల్సిందని చాలామంది అభిప్రాయపడ్డాడు. అయితే అలాంటి వారి అభిప్రాయాలు తప్పని రింకూ తాజా ప్రదర్శనలతో రుజువు చేశాడు. యూపీ లీగ్‌లో రింకూ బౌలర్‌గానూ తనలోని యాంగిల్‌ను పరిచయం చేశాడు. ఆల్‌రౌండర్‌ను తీసుకుంటే బాగుండేదని భావించే వారిని రింకూ ఈ ర?కంగానూ సమాధాన పరిచాడు. యూపీ లీగ్‌లో మీరట్ మెవెరిక్స్‌కు సారథిగానూ వహిస్తున్న రింకూ.. తన జట్టును అదిరిపోయే విజయాలతో ముందుండి నడిపిస్తున్నాడు. కాశీ రుద్రాస్‌పై విజయం తర్వాత మీరట్ జట్టు పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ప్రస్తుతం కాశీ రుద్రాస్ మాత్రమే మీరట్ కంటే ముందుంది.

## చరిత్ర సృష్టించిన జింబాబ్వే ప్లేయర్.. అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన ఘనత

జింబాబ్వే ఆటగాడు బ్రెండన్ టేలర్ ఇటీవలికాలంలో తరుచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అవినీతి ఆరోపణల కేసులో మూడున్నరేళ్ల ఐసీసీ నిషేధాన్ని పూర్తి చేసుకున్న అతడు.. కొద్ది రోజుల కిందటే అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చాడు. రీఎంట్రీలో దారుణంగా విఫలమైన బ్రెండన్.. తాజాగా అంత ర్జాతీయ క్రికెట్‌లో ఓ అరుదైన మైలురాయిని తాకి మరోసారి వార్తల్లోకెక్కాడు. ఈసారి అతడు జింబాబ్వే తరపున చారిత్రక మైలురాయిని అందుకున్న ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. ఇవాళ (ఆగస్ట్ 31) శ్రీలంకతో జరుగుతున్న వన్డేలో బ్రెండన్ అంతర్జాతీయ క్రికెట్‌లో 10000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. జింబాబ్వే క్రికెట్ చరిత్రలో బ్రెండన్‌కు ముందు ఆండీ ఫ్లవర్ (320 ఇన్నింగ్స్‌ల్లో 11580 పరుగులు), గ్రాంట్ ఫ్లవర్ (337 ఇన్నింగ్స్‌లోల? 10028 పరుగులు) మాత్రమే ఈ ఘనత సాధించారు. జింబాబ్వే ఆల్‌టైమ్ గ్రేట్ బ్యాటర్లలో ఒకడైన బ్రెండన్ తన కెరీర్‌లో 320 ఇన్నింగ్స్‌ల్లో 10000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా ప్రపంచ క్రికెట్‌లో ఈ ఘనతను ఓ వంద మాత్రమే సాధించారు.



జింబాబ్వే తరఫున అత్యధిక వన్డే సెంచరీలు (11) చేసిన ఆటగాడిగా రికార్డు కలిగిన బ్రెండన్.. క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, సనత్ జయసూర్య తర్వాత అత్యధిక వన్డే కెరీర్ (21 ఏళ్లు) కలిగిన ఆటగాడిగానూ రికార్డుల్లో ఉన్నాడు. మ్యాచ్ విషయానికొస్తే.. శ్రీలంకతో జరుగుతున్న రెండో వన్డేలో బ్రెండన్ టేలర్ 20 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే.. బెన్ కర్రన్ (79), సికందర్ రజా (59 నాటౌట్) రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 277 పరుగులు చేసింది. రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోని తొలి వన్డేలో పర్యాటక శ్రీలంక 7 పరుగుల స్వల్ప తేడాతో గెలుపొందింది.

# స్పోర్ట్స్

## 12 బంతుల్లో 11 సిక్సర్లు.. ఆకాశమే హద్దుగా రెచ్చిపోయిన చిచ్చరపిడుగు..!



ఫార్మాట్ ఏదైనా యువ క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగుతూ ప్రకంపనలు సృష్టిస్తున్నారు. బౌలర్లను వణికిస్తూ సిక్సర్ల మోతతో విరుచుకుపడూ ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తున్నారు. తాజాగా కేరళ క్రికెట్ లీగ్‌లో సల్మాన్ నిజార్ తనదైన విధ్వంసక బ్యాటింగ్‌తో ఔరా అనిపించాడు. ఎదుర్కొన్న 12 బంతుల్లో 11 సిక్సర్లు బాదేశాడు. కాలికట్ గ్లోబ్‌స్టార్స్ కెప్టెన్ అయిన సల్మాన్ తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఊచకోతను తలపించిన అతడి బ్యాటింగ్ వీడియో నెట్టింట వైరలవుతోంది. కాలికట్ గ్లోబ్ స్టార్స్ సారథి అయిన సల్మాన్ నిజార్ శనివారం కెరీర్లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. అదానీ త్రివేండ్రం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి అంచున నిలిచిన జట్టును గెలిపించాడు. 14వ ఓవర్లో అతడు క్రీజులోకి వచ్చే సరికి కాలికట్ టీమ్ స్కోర్.. 76/4. కీలక వికెట్లు పడిన వేళ సల్మాన్ టాప్ గేర్ ఆటతో చెలరేగాడు. డెత్ ఓవర్లో వీరంగం సృష్టించిన అతడు.. 12 బంతుల్లో 11 సిక్సర్లు బాదాడు. ఐపీఎల్ పేసర్ బసిల్ థంపి వేసిన 19వ ఓవర్లో అతడు వరుసగా ఐదు బంతుల్ని స్టాండ్‌లోకి పంపాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో ఆరు బంతుల్ని సిక్సర్లుగా మలిచిన అతడు.. ఒక నో బాల్, ఒక వైడ్‌తో కలిపి 40 రన్స్ పిండుకున్నాడు. అతడి అసాధారణమైన బ్యాటింగ్‌తో కాలికట్ గ్లోబ్‌స్టర్స్ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 186 రన్స్ చేసింది. అనంతరం బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి తక్కువ స్కోర్‌కే ప్రత్యర్థిని నిలువరించారు. అదానీ జట్టు బౌలర్లపై ఉప్పెనలా విరుచుకుపడిన సల్మాన్ వచ్చే సీజన్ ఐపీఎల్ వేలంలో భారీ ధర పలకడం ఖాయమనిపిస్తోంది.

## నాకు అలాంటి ఉద్దేశం లేదు..!

## హీరోయిన్ అంజలికి క్షమాపణలు చెప్పిన హీరో పవన్ సింగ్..!

భోజ్‌పురి సూపర్ స్టార్ పవన్ సింగ్ ఎట్టకేలకు దిగివచ్చాడు. ఇటీవల లక్నోలో జరిగిన స్టేజ్ షోలో అసభ్యంగా హీరోయిన్ నడుమును తాకిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాంతో పలువురు హీరో అనుచిత ప్రవర్తనపై సర్వత్రా మండిపడ్డారు. ఈ ఘటన జరిగిన రెండురోజుల తర్వాత పవన్ సింగ్ మౌనం వీడాడు. హీరోయిన్ అంజలి రాఘవన్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాడు. నటుడి అనుచిత ప్రవర్తనతో మనస్తాపానికి గురైన హీరోయిన్ అంజలి భోజ్‌పురి పరిశ్రమను వీడుతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా పోస్ట్‌లో పవన్ సింగ్ స్పందిస్తూ.. 'అంజలి జీ బిజీ షెడ్యూల్ కారణంగా నేను మీ లైవ్ చూడలేకపోయాను. ఈ విషయం నాకు తెలిసినప్పుడు నాకు చాలా బాధగా అనిపించింది. అందరం కళాకారులం కాబట్టి నాకు మీపై ఎలాంటి దురుద్దేశం లేదు. అయినప్పటికీ, నా ప్రవర్తతో మీరు బాధపడి ఉంటే దానికి నేను క్షమాపణలు కోరుతున్నాను' అని పేర్కొన్నారు. అయితే, హీరో పవన్ సింగ్ అంతకు ముందుకు ఓ పోస్ట్ చేశాడు. చేతులు ముడుచుకుని నిలబడి ఉన్న తన చిత్రాన్ని షేర్ చేశాడు. పోస్ట్‌తో పాటు 'ఏక్ కహానీ హై- జిస్ తన్ లగే సో తన్, కోయి నా జానే పీర్ పరాయీ' అని కాప్షన్ పెట్టాడు. లక్నోలో జరిగిన ఓ కార్యక్రమంలో 'సైయాన్ సేవా కరే' పాట ప్రమోషన్ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. 'సైయా సేవా కరే' పాట రిలీజ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న అంజలి దగ్గరకు హీరో పవన్ సింగ్ వచ్చాడు. ఆమె అనుమతి లేకుండా ఆమె నడుమును తాకాడు. చీరపై ట్యాగ్ ఉందని, దాన్ని తీసేందుకు అలా చేశానని పవన్ చెప్పినట్లు వీడియోలో వినిపించింది. ఆ క్షణంలో అంజలి నవ్వినప్పటికీ, ఆమె ముఖంలో అసౌకర్యానికి గురైంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే, ఈ వ్యవహారంలో అంజలిని తప్పుపడుతూ పలువురు మీమ్స్ చేయడంతో మనస్తాపానికి గురైంది. బహిరంగంగా ఎవరో అనుమతి లేకుండా తాకితే దాన్ని ఎవరైనా ఆనందంగా స్వీకరిస్తారా? ఆ సమయంలో కొత్త చీర కావడంతో ట్యాగ్ ఉందేమోనని అనుకున్నాను. కానీ, ఆ తర్వాత ఏమీ లేదని తెలిసి కన్నీళ్లు ఆగలేదు. ఇదేందని నిలదీసేలోగానే పవన్ సింగ్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు' అంటూ చెప్పుకొచ్చింది. ఈ ఘటన తనపై తీవ్ర ప్రభావం చూపిందని, అందుకే భోజ్‌పురి సినిమా ఇండస్ట్రీని పూర్తిగా వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఎవరి అనుమతి లేకుండా వారిని తాకడం ఎప్పటికీ సమంజసం కాదని.. ఇకపై తాను కుటుంబంతో కలిసి హర్యానాలోనే జీవిస్తానని చెప్పుకొచ్చింది. పలువురు అభిమానులు ఆమెకు మద్దతు ప్రకటించారు.






## ఉస్తాద్ భగత్ సింగ్ నుండి అదిరిపోయే పోస్టర్..

## ఇక జాతర మొదలు

మొన్నటి వరకు రాజకీయాలతో బిజీ బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ తాను కమిటైన ప్రాజెక్ట్‌లకి బ్రేక్ వేశాడు. ఇటీవల ఒక్కొక్కటి పూర్తి చేస్తూ దూసుకుపోతున్నాడు. హరిహర వీరమల్లు చిత్రం కొద్ది రోజుల క్రితం విడుదల కాగా, ఈ మూవీ అభిమానులని కూడా ఏ మాత్రం అలరించలేకపోయింది. ఇక ఓజీ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఏ ప్రాజెక్ట్ ప్రకటించినా అది అభిమానులకే కాదు, టాలీవుడ్ మొత్తానికి ఉత్సాహాన్ని కలిగిస్తుందన్న విషయంలో సందేహం లేదు. ఇప్పుడు అదే స్థాయిలో హైప్ తెచ్చుకుంటున్న సినిమా "ఉస్తాద్ భగత్ సింగ్". ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఒకప్పుడు గబ్బర్ సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చిన ఈ కాంబో మళ్లీ కలిసి వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫ్యాన్స్ అయితే ఈ సినిమాను ఒక పండుగలా భావిస్తున్నారు. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఫ్యాన్స్ ముందుగానే పండుగను స్టార్ట్ చేశారు. కటౌట్లు, ఫ్లెక్సీలు, బ్లడ్ డొనేషన్లు, సోషల్ సర్వీస్ కార్యక్రమాలు మొదలైపోయాయి. ఈ వేడుకలో మేకర్స్ కూడా భాగమవుతూ, ఒకటి తర్వాత ఒకటి సర్ప్రైజ్ గిఫ్ట్స్ ఇస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ప్రీ-లుక్ పోస్టర్ ఈ జోష్‌కు మరింత బలాన్నిచ్చింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ ఒక సాంగ్ షూట్ లుక్‌లో కనిపించగా, ఆయన వింటేజ్ మాస్ స్టైల్, ఎనర్జీ ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేసింది.

ఈ లుక్‌లోని కాస్ట్యూమ్, పవన్ బాడీ లాంగ్వేజ్ అంతా అభిమానుల్లో ఫుల్ జోష్ కలిగిస్తుంది. సోమవారం సాయంత్రం 4:45 గంటలకు మేకర్స్ "ఫుల్ మీల్స్" అంటూ హైప్ క్రియేట్ చేయడం చూస్తుంటే, ఈ మూవీ కూడా సూపర్ డూపర్ హిట్ కావడం ఖాయం అంటున్నారు. హరీష్ శంకర్ %-% పవన్ కలయిక అంటేనే ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి. "గబ్బర్ సింగ్"లో ఆయన పవన్ మాస్ ఇమేజ్‌ని ఎలా వాడుకున్నారో అందరికీ గుర్తే. ఇప్పుడు మళ్లీ అదే డైరెక్టర్ చేతిలో పవన్ పడడంతో ఈ సినిమా ఫుల్ మాస్ ఎంటర్టైనర్గా వస్తుందన్న ఆశలు పెరిగిపోయాయి. సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ, ఆర్ట్ డైరెక్షన్, యాక్షన్ సీక్వెన్సుల విషయంలో మేకర్స్ భారీగా ఖర్చు చేస్తున్నారని సమాచారం. పవన్ కళ్యాణ్ స్టామినాకు తగ్గ రీతిలో గ్రాండ్ విజువల్స్ చూపించేందుకు అన్ని విభాగాలూ జాగ్రత్తలు తీసుకుంటున్నాయట. "ఉస్తాద్ భగత్ సింగ్" సినిమా పవన్ అభిమానుల కోసం ఒక ఫుల్ మాస్ ఫెస్టివల్‌గా మారుతోంది.

## దుబాయ్ బిజినెస్‌మెన్ ప్రేమలో ఈ యంగ్ బ్యూటీ!



టాలీవుడ్ బ్యూటీ నివేదా పేతురాజ్ రీసెంట్‌గా తన ప్రేమ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త రజిత్ ఇబ్రాన్‌తో రిలేషన్‌లో ఉన్నానని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ ప్రకటనా అనంతరం సినీ ప్రముఖులు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే నివేదా తాజాగా తన ప్రేమాయణంకి సంబంధించిన ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఐదేళ్ల క్రితం దుబాయ్‌లో నిర్వహించిన ఓ రేసింగ్ ఈవెంట్‌లో రజిత్‌ను మొదటిసారి కలిశాను. మొదట మేము మంచి స్నేహితులుగా ప్రారంభించాము. ఆపై సమయం గడుస్తూ అభిప్రాయాలు కలవడం, మనసులు దగ్గర కావడంతో ప్రేమలో పడిపోయాము. మా రిలేషన్ గురించి చాలా తక్కువ మందికే తెలుసు. ఇండస్ట్రీలో కూడా ఈ విషయం ఎవరికీ తెలియదు. ఇప్పుడు అకస్మాత్తుగా ఈ విషయాన్ని బయటపెట్టడంతో నా మేనేజర్ కూడా షాక్ అయ్యాడు అని చెప్పింది. ఈ ఏడాది అక్టోబర్‌లో మేం ఎంగేజ్‌మెంట్ చేసుకోబోతున్నాం. పెళ్లి జనవరిలో ప్లాన్ చేస్తున్నాం. తుది తేదీ ఇంకా ఫిక్స్ కాలేదు కానీ, పెళ్లి పనులు మొదలుపెట్టేశాం. మా ఇరు కుటుంబాలు ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నాయి. మేము సింపుల్‌గా, కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య పెళ్లిని జరుపుకుంటాం అని నివేదా వివరించింది. మధురైలో జన్మించి పెరిగిన నివేదా, 'మెంటల్ మదిలో' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో హీరోయిన్‌గా అడుగుపెట్టింది. అనంతరం 'చిత్రలహరి', 'బ్రోచేవారేవరురా', 'అల వైకుంఠపురములో', 'రెడ్', 'పాగల్', 'విరాటపర్వం', 'దాస్ కా ధమ్కీ' వంటి సినిమాల్లో నటించింది. సినిమాల పరంగా టాలెంట్ ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆమె చేతిలో కొత్త ప్రాజెక్టులు లేనట్లు తెలుస్తోంది. కార్ రేసింగ్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లోనూ ఆమె ప్రత్యేక ఆసక్తి కలిగి ఉంది. ఇకపై ఆమె వ్యక్తిగత జీవితం కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. పెళ్లి తర్వాత నివేదా సినిమాలు చేస్తుందా లేదా అనేది చూడాలి.




## వరుణ్ సందేశ్ 'కానిస్టేబుల్' మూవీ ట్రైలర్ రిలీజ్

వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన సినిమా 'కానిస్టేబుల్'. ఆర్యన్ సుభాన్ దర్శకత్వం వహించగా బలగం జగదీష్ నిర్మించారు. థ్రిల్లర్ కథతో తీసిన ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో ఆదివారం జరిగింది. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్ లాంచ్ చేశారు. ఇప్పటివరకు లవర్ బాయ్‌గా నాకు పేరుంది. సినిమాతో పాటు నా పాత్ర కూడా బాగా వచ్చిందని మూవీ టీం చెప్పడంతో చాలా సంతోషం అనిపించింది. తప్పకుండా మా అంచనాలని 'కానిస్టేబుల్' నిలబెడుతుందని అనుకుంటున్నానని వరుణ్ సందేశ్ చెప్పుకొచ్చాడు. మా అందరి కెరీర్ మలుపుతిప్పే చిత్రం ఇది అవుతుంది. వరుణ్ సందేశ్‌కి కూడా కమ్ బ్యాక్ ఇస్తుందని దర్శకుడు ఆర్యన్ సుభాన్ అన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.